ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

రిపోర్టర్లు కావలెను
ప్రజా గొంతుక న్యూస్ చానల్
ప్రజా గొంతుక ఛానల్ లో రెండు తెలుగు రాష్ట్రాలలో
అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు
అన్ని నియోజకవర్గాలకు
రిపోర్టర్లు కావలెను
అనుభవం ఉండి సమస్యల
పక్షాన నిలబడే వారికి ప్రాధాన్యత
Contact
9948686969,9676333440

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :2 సంచిక : 245 (కాంప్లిమెంటరీ కాపీ) 22-5 - 2024 పేజీలు : 12
Digital Edition

ప్రపంచంతోనే పోటీ

ఆ దిశగా తెలంగాణ పారిశ్రామిక విధానం ఉండాలి
పరిశ్రమలకు అత్యుత్తమ గమ్యస్థానం కావాలి.. విదేశాల్లో అధ్యయనం చేసి రూపొందించండి
పరిశ్రమల శాఖ సమీక్షలో సీఎం ఆదేశం.. 6 విధానాలు రూపొందిస్తున్నామన్న అధికారులు
టెక్స్టైల్ పాలసీనీ సిద్ధం చేయాలన్న రేవంత్.. కోడ్ ముగిసిన వెంటనే ఏడు కొత్త పాలసీలు

హైదరాబాద్, మే 21:

పరిశ్రమల ఏర్పాటుకు ప్రపంచంలోనే తెలంగాణ అత్యుత్తమ గమ్యస్థానం కావాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలు తమ పెట్టుబడులకు తెలంగాణ రాష్ట్రాన్నే ఎంపిక చేసుకోవాలని, పారిశ్రామికాభివృద్ధిలో ప్రపంచ దేశాలతో పోటీపడాలని ఆకాంక్షించారు. ఆ దిశగా నూతన పారిశ్రామిక విధానం ఉండాలని ఆ శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (టీఎసఐఐసీ)పై ముఖ్యమంత్రి మంగళవారం సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. 2లో

మానేరులో ఇసుక తవ్వకాలు తప్పు

పర్యావరణ అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు..
సంచలన తీర్పు వెలువరించిన చెన్నై ఎన్జీటీ కోర్టు
సంచలన తీర్పు వెలువరించిన చెన్నై ఎన్జీటీ కోర్టు
పర్యావరణ అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు
మైనింగ్, ఇరిగేషన్ శాఖలకు 25 కోట్ల చొప్పున ఫైన్
గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డుకు చెల్లించాలి..
మూడు నెలల క్రితం రిజర్వు చేసిన తీర్పు వెల్లడి
ఫలించిన మానేరు పరిరక్షణ సమితి పోరాటం

పెద్దపల్లి, మే 21 :

మానేరు నదిలో ఇసుక తవ్వకాలపై చెన్నై నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ సౌత్ బెంచ్ సంచలన తీర్పునిచ్చింది. పర్యావరణ అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు చేపట్టడం తప్పు అని స్పష్టం చేసింది. ఇసుక తవ్వకాలను నిలిపివేయాలని మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ కొనసాగించడాన్ని తీవ్రంగా తప్పుబట్టింది. ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన మైనింగ్, ఇరిగేషన్ శాఖలకు రూ.25 కోట్ల చొప్పున జరిమానా విధించింది. ఈ జరిమానాను మూడు నెలల్లోగా గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డుకు చెల్లించాలని ఆదేశించింది.

వివరాలు 2లో

3 కరెన్సీ నోట్ల నంబర్లే ‘టోకెన్’గా హవాలా!

లిక్కర్ కేసు అనుబంధ చార్జిషీట్‌లో ఈడీ
మరో నలుగురి ప్రమేయంపై వాదనలు
అనుబంధ చార్జిషీట్ పరిగణనపై తీర్పును 29కి రిజర్వు చేసిన కోర్టు
కవిత బెయిల్ పిటిషన్ విచారణ 24న

న్యూఢిల్లీ, మే 21 :

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో పాటు మరో నలుగురి ప్రమేయంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాఖలు చేసిన అనుబంధ ఛార్జిషీట్‌ను పరిగణలోకి తీసుకోవాలా? లేదా? అనే అంశంపై తీర్పును ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు ఈ నెల 29కి రిజర్వ్ చేసింది. కవితతో పాటు ఆమ్ ఆద్మీ పార్టీ తరఫున గోవాలో ప్రచారం నిర్వహించిన ముగ్గురు ఉద్యోగులు (చారియట్ ప్రొడక్షన్స్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్) దామోదర్ శర్మ, ప్రిన్స్ కుమార్, చరణ్‌ప్రీత్ సింగ్, ఇండియా ఎహెడ్ న్యూస్ ఛానల్ మాజీ ఉద్యోగి అరవింద్ సింగ్‌పై అభియోగాలు మోపుతూ ఈడీ ఈ నెల 10న సుమారు 200 పేజీలతో అనుబంధ ఛార్జిషీట్ దాఖలు చేసింది.

వివరాలు 2లో

ప్రపంచంతోనే పోటీ

ఆ దిశగా తెలంగాణ పారిశ్రామిక విధానం ఉండాలి

పరిశ్రమలకు అత్యుత్తమ గమ్యస్థానం కావాలి.. విదేశాల్లో అధ్యయనం చేసి రూపొందించండి

పరిశ్రమల శాఖ సమీక్షలో సీఎం ఆదేశం.. 6 విధానాలు రూపొందిస్తున్నామన్న అధికారులు

టెక్స్టైల్ పాలసీనీ సిద్ధం చేయాలన్న రేవంత్.. కోడ్ ముగిసిన వెంటనే ఏడు కొత్త పాలసీలు

హైదరాబాద్, మే 21:

పరిశ్రమల ఏర్పాటుకు ప్రపంచంలోనే తెలంగాణ అత్యుత్తమ గమ్యస్థానం కావాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలు తమ పెట్టుబడులకు తెలంగాణ రాష్ట్రాన్నే ఎంపిక చేసుకోవాలని, పారిశ్రామికాభివృద్ధిలో ప్రపంచ దేశాలతో పోటీపడాలని ఆకాంక్షించారు. ఆ దిశగా నూతన పారిశ్రామిక విధానం ఉండాలని ఆ శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (టీఎసఐఐసీ)పై ముఖ్యమంత్రి మంగళవారం సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి తీసుకోవాల్సిన నూతన విధానాలపై సీఎం పలు సూచనలు చేశారు. ప్రపంచంలోనే అత్యుత్తమ విధానాలను రూపొందించాలని, ఇందుకోసం వివిధ దేశాల్లో అమల్లో ఉన్న అత్యుత్తమ పారిశ్రామిక విధానాలను అధ్యయనం చేయాలని అన్నారు. కాగా, కొత్తగా ఆరు విధానాలు సిద్ధం చేస్తున్నామని పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ తెలిపారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ఎంఎసఎంఈ పాలసీ, రాష్ట్రంలోని ఉత్పత్తులకు ఎగుమతులు పెంచి అంతర్జాతీయ స్థాయిలో బ్రాండింగ్ సాధించేందుకు ఎక్స్‌పోర్ట్ పాలసీ, ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచిన ఫార్మా రంగంలో మరింత అభివృద్ధి సాధించేందుకు న్యూ లైఫ్‌సైన్సెస్ పాలసీ, ఎలక్ట్రిక్ వాహనాలకు సంబంధించి ఈవీ పాలసీ, సహజ విద్యుత్తు ఉత్పత్తి పెంచేందుకు గ్రీన్ ఎనర్జీ పాలసీ, వైద్య పర్యాటకాన్ని పెంచేందుకు మెడికల్ టూరిజం పాలసీలను రూపొందిస్తున్నామని వివరించారు. కాగా, రాష్ట్రంలో చేనేత రంగాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కొత్త టెక్స్‌టైల్ పాలసీ రూపొందించాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.

చేనేత రంగంపై ఆధారపడ్డ కుటుంబాలు రాష్ట్రంలోపెద్దసంఖ్యలో ఉన్నప్పటికీ.. వారికి సరైన ప్రోత్సాహం, సహకారం లేదని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా చేనేత కార్మికుల ఆదాయం పెంచడం, వారికి నూతన టెక్నాలజీపై అవగాహన కల్పించడం, ఈ రంగంలో యువతకు నైపుణ్య శిక్షణ, ప్రభుత్వం నుంచి ఆర్థిక సహకారం వంటి అంశాలతో కొత్త పాలసీ ఉండాలని సూచించారు. ఇక్కడి చేనేత ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా ఎగుమతి అయ్యేలా కార్మికులకు ప్రత్యేక శిక్షణ ఉండాలన్నారు. రాష్ట్రంలో వేలాది కుటుంబాలు తరతరాలుగా ఈ రంగాన్నే నమ్ముకుని జీవిస్తున్నాయని, పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించే చేనేత రంగం అభివృద్ధికి ప్రత్యేకంగా దృష్టి సారించాలని అన్నారు. హ్యాండ్‌లూమ్, పవర్‌లూమ్ రంగాన్ని మరింత ప్రోత్సహించేందుకు టెక్స్‌టైల్ పాలసీని సైతం సిద్ధం చేయాలన్నారు. ఎన్నికల కోడ్ ముగిసేలోపు పూర్తిస్థాయి పారిశ్రామిక విధానాలను సిద్ధం చేసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అనేక జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు ప్రత్యేక ఆసక్తి చూపిస్తున్నాయని, పారిశ్రామికవేత్తలను మరింత ప్రోత్సహించేలా కొత్త విధానాలు ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో టీఎసఐఐసీ ఎండీ విష్ణువర్ధన్‌రెడ్డి, సీఈవో మధుసూదన్, పరిశ్రమల శాఖ డైరెక్టర్ జి.మల్సూర్ తదితరులు పాల్గొన్నారు. కాగా, రాష్ట్రంలో ప్రస్తుతం అమల్లో ఉన్న ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ఏడు కొత్త పారిశ్రామిక విధానాలను ప్రభుత్వం ప్రకటించనుంది.

తిరుమలలో సీఎం..

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి శ్రీవారి దర్శనార్థం మంగళవారం తిరుమలకు చేరుకున్నారు. సీఎం అయ్యాక మొదటిసారిగా రేవంత్ కుటుంబసమేతంగా తిరుమలకు వచ్చారు. తిరుమలలోని రచన అతిథిగృహానికి మంగళవారం రాత్రి 7.20 గంటలకు చేరుకున్న రేవంత్‌రెడ్డికి టీటీడీ ఈవో ధర్మారెడ్డి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. రాత్రికి తిరుమలలోనే బస చేయనున్న ఆయన మనవడి పుట్టు వెంట్రుకుల మొక్కు తీర్చుకుని బుధవారం ఉదయం 8.15 గంటలకు శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోనున్నారు. తిరిగి అతిథిగృహానికి చేరుకుని కొంతసమయం విశ్రాంతి అనంతరం తిరుమల నుంచి తిరుగు ప్రయాణమవుతారు.

రాష్ట్ర గేయానికి కీరవాణి స్వరకల్పన సీఎంను కలిసి సూచనలు తీసుకున్న అందెశ్రీ, కీరవాణి

హైదరాబాద్, మే 21:

అందెశ్రీ రాసిన 'జయ జయహే తెలంగాణ జననీ జయ కేతనం' గేయానికి ప్రముఖ సంగీత దర్శకుడు కీరవాణి స్వరకల్పన చేయనున్నారు. ఈ పాటను రాష్ట్ర గేయంగా ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ పాటను ప్రభుత్వ కార్యక్రమాల్లో, ఇతరచోట్లా వాడుకునేలా తీర్చిదిద్దుతున్నారు. దీనికి అందెశ్రీ కోరిక మేరకు కీరవాణి స్వరాలు సమకూరుస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం సీఎం రేవంత్ రెడ్డితో కీరవాణి, అందెశ్రీ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్ భేటీ అయ్యారు. పాట నిడివి, ఇతర అంశాలపై సీఎం సూచనలు తీసుకున్నారు. ఈ భేటీలో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీపీఆర్వో అయోధ్య రెడ్డి కూడా పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీకి ఘన నివాళి

బేగంపేట, మే 21 (ఆంధ్రజ్యోతి): మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, మాజీ ఎంపీ వి. హనుమంతరావు, మాజీ మంత్రి జానారెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. నేతలంతా మంగళవారం సోమాజిగూడ చౌరస్తాలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్దకు వెళ్లి.. అంజలి ఘటించారు. ప్రధానిగా దేశానికి రాజీవ్ అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. గాంధీభవన్‌లో రాజీవ్ చిత్రపటానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నివాళులర్పించారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న మంత్రి పొన్నం ప్రభాకర్.. న్యూయార్క్‌లోని టైమ్స్ స్క్వేర్ వద్ద రాజీవ్‌గాంధీ చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు. రాజీవ్ చేపట్టిన కార్యాచరణ వల్లనే దేశం సాంకేతిక రంగంలో విప్లవాత్మక మార్పులను సాధించిందన్నారు. ప్రజాభవన్‌లో మంత్రి సీతక్క.. రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళి అర్పించారు.

3 కరెన్సీ నోట్ల నంబర్లే 'టోకెన్'గా హవాలా!

లిక్కర్ కేసు అనుబంధ చార్జిషీట్‌లో ఈడీ

మరో నలుగురి ప్రమేయంపై వాదనలు

అనుబంధ చార్జిషీట్ పరిగణనపై తీర్పును 29కి రిజర్వు చేసిన కోర్టు

కవిత బెయిల్ పిటిషన్ విచారణ 24న

న్యూఢిల్లీ, మే 21 :

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో పాటు మరో నలుగురి ప్రమేయంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాఖలు చేసిన అనుబంధ ఛార్జిషీట్‌ను పరిగణలోకి తీసుకోవాలా? లేదా? అనే అంశంపై తీర్పును ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు ఈ నెల 29కి రిజర్వ్ చేసింది. కవితతో పాటు ఆమ్ ఆద్మీ పార్టీ తరఫున గోవాలో ప్రచారం నిర్వహించిన ముగ్గురు ఉద్యోగులు (చారియట్ ప్రొడక్షన్స్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్) దామోదర్ శర్మ, ప్రిన్స్ కుమార్, చరణ్‌ప్రీత్ సింగ్, ఇండియా ఎహెడ్ న్యూస్ ఛానల్ మాజీ ఉద్యోగి అరవింద్ సింగ్‌పై అభియోగాలు మోపుతూ ఈడీ ఈ నెల 10న సుమారు 200 పేజీలతో అనుబంధ ఛార్జిషీట్ దాఖలు చేసింది. దానిని పరిగణనలోకి తీసుకునే అంశంపై మంగళవారం విచారణ జరిగింది. కవితతో పాటు మిగిలిన నలుగురి ప్రమేయంపై ఈడీ బలమైన వాదనలు వినిపించింది. కాల్ డేటాతో పాటు కాల్ రికార్డులను కూడా్సకరించామని పేర్కొంది. హవాలా రూపంలో డబ్బులు మళ్లించేందుకు కరెన్సీ నోట్ల సీరియల్ నంబర్లను టోకెన్‌గా వాడారని ఈడీ ఆరోపించింది. 'ప్రిన్స్ కుమార్ చారియట్ మీడియా సంస్థలో ఉద్యోగిగా పనిచేశారు. రూ.100 కోట్ల అక్రమ మళ్లింపులో ఆయన పాత్ర స్పష్టంగా ఉంది. హవాలా ఆపరేటర్ కాంతికుమార్ ద్వారా మూడు దశల్లో రూ.16 లక్షలు ప్రిన్స్ కుమార్‌కు అందాయి. అందులో మూడు కరెన్సీ నోట్ల సీరియల్ నంబర్లను టోకెన్ నంబర్‌గా ఉపయోగించి హవాలా మార్గంలో డబ్బులు తీసుకున్నారు. మరో నిందితుడు అరవింద్ సింగ్ గోవాకు డబ్బులు మళ్లించడంలో కీలకంగా వ్యవహరించాడు. ఇలా అందరి పాత్రపై బలమైన సాక్ష్యాలు్సకరించామ'ంటూ ఈడీ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎన్‌కే మట్ట, న్యాయవాది జోహెబ్ హుస్సేన్ కోర్టు ముందు వాదనలు వినిపించారు. వాదనలు విన్న న్యాయమూర్తి కావేరి బవేజా తీర్పును వాయిదా వేశారు. కవిత బెయిల్ పిటిషన్‌పై ఈ నెల 24న ఢిల్లీ హైకోర్టులో విచారణ జరగనుంది. కాగా, ఢిల్లీ మద్యం పాలసీ కేసులోనే సీఎం కేజ్రీవాల్‌పైనా ఈడీ అనుబంధ చార్జిషీట్ దాఖలు చేసింది. దీనిపై ఈ నెల 28న రౌస్ అవెన్యూ కోర్టులో విచారణ జరగనుంది.

ఎన్‌డీఎసఏ నివేదిక అమలుకు కమిటీ

కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మరమ్మతులకు వీలుగా జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ (ఎన్‌డీఎసఏ) ఇచ్చిన మధ్యంతర నివేదికను అమలు చేసేందుకు ప్రభుత్వం నలుగురు అ?ధికారులతో కమిటీని నియమించింది.

ఎన్‌డీఎసఏ నివేదిక అమలుకు కమిటీ

ఈఎన్‌సీ చైర్మన్‌గా నలుగురు సభ్యులు

మరమ్మతులను పర్యవేక్షించనున్న కమిటీ

కేంద్ర సంస్థలతో బ్యారేజీల అధ్యయనం

నేడు రాష్ట్రానికి సీడబ్ల్యూపీఆర్ఎస్ నిపుణులు

హైదరాబాద్, మే 21 :

కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మరమ్మతులకు వీలుగా జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ (ఎన్‌డీఎసఏ) ఇచ్చిన మధ్యంతర నివేదికను అమలు చేసేందుకు ప్రభుత్వం నలుగురు అ?ధికారులతో కమిటీని నియమించింది. బ్యారేజీలపై అధ్యయనాలతోపాటు వాటి మరమ్మతు పనులను ఈ కమిటీ పర్యవేక్షించనుంది. నీటిపారుదల శాఖ ఈఎన్‌సీ(జనరల్) చైర్మన్‌గా వ్యవహరించే ఈ కమిటీలో సభ్యులుగా ఈఎన్‌సీ(ఓఅండ్ఎం), సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్(సీడీవో) చీఫ్ ఇంజనీర్ ఉంటారు. మెంబర్ కన్వీనర్‌గా రామగుండం ఇన్‌చార్జి చీఫ్ ఇంజనీర్ వ్యవహరిస్తారు. అయితే ఇందులో నిపుణులను కూడా సభ్యులుగా నియమించుకునే అవకాశాన్ని కమిటీ చైర్మన్‌కు ఇస్తూ నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా ఉత్తర్వులు జారీ చేశారు. వానాకాలం వచ్చేలోపు బ్యారేజీలపై అధ్యయనం/పరీక్షలు పూర్తిచేసి, బ్యారేజీల రక్షణ కోసం తగిన మరమ్మతులు చేయాలని ఎన్‌డీఎసఏ నిపుణుల కమిటీ మధ్యంతర నివేదిక ఇచ్చిన విషయం తెలిసిందే. కాగా, బ్యారేజీల రక్షణ కోసం తీసుకునే తాత్కాలిక పనులను ఈ కమిటీ సమన్వయం చేసుకోనుంది. ఇదిలా ఉండగా.. కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీలు ఏ విధంగా ఉన్నాయో నిగ్గు తేల్చడానికిగాను వాటిపై భూ భౌతిక, భూ సాంకేతిక పరీక్షలు చేయించాలన్న ఎన్‌డీఎసఏ సూచన మేరకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర సంస్థలను ఆశ్రయించింది.

ఢిల్లీలోని కేంద్ర మృత్తిక, ఇతర భూపదార్థాల పరిశోధన కేంద్రం (సీఎసఎంఆర్ఎస్), పుణెలోని కేంద్ర నీటి, విద్యుత్తు పరిశోధన సంస్థ (సీడబ్ల్యూపీఆర్ఎస్), హైదరాబాద్‌లోని జాతీయ భూభౌతిక పరిశోధన సంస్థ (ఎన్‌జీఆర్ఏ)తో బ్యారేజీలపై అధ్యయనం చేయించాలని సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించిన విషయం తెలిసిందే. కాగా, ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు ఆయా సంస్థల ప్రతినిధులతో సంప్రదింపులు జరిపారు. దీంతో పుణేలోని సీడబ్ల్యూపీఆర్ఎసకు చెందిన ముగ్గురు నిపుణులు బుధవారం రాష్ట్రానికి రానున్నారు. తొలుత వారు నీటిపారుదల శాఖ అధికారులతో సమావేశమై.. ఆ తరువాత బ్యారేజీల పరిస్థితిపై అధ్యయనం చేపడతారు. మరోవైపు సీఎసఎంఆర్ఎసకు చెందిన నిపుణులు కూడా రెండు రోజుల్లో రాష్ట్రానికి రానున్నట్లు సమాచారం. మరోవైపు బ్యారేజీల వద్ద మరమ్మతు పనులు ఊపందుకున్నాయి. సీసీ బ్లాకులు, అప్రాన్లను సరిచేసే పనులు జరుగుతున్నాయి. వరదకు అడ్డంగా ఉన్న ఇసుకను కూడా తరలిస్తున్నారు.

మానేరులో ఇసుక తవ్వకాలు తప్పు

పర్యావరణ అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు..

సంచలన తీర్పు వెలువరించిన చెన్నై ఎన్జీటీ కోర్టు

సంచలన తీర్పు వెలువరించిన చెన్నై ఎన్జీటీ కోర్టు

పర్యావరణ అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు

మైనింగ్, ఇరిగేషన్ శాఖలకు 25 కోట్ల చొప్పున ఫైన్

గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డుకు చెల్లించాలి..

మూడు నెలల క్రితం రిజర్వు చేసిన తీర్పు వెల్లడి

ఫలించిన మానేరు పరిరక్షణ సమితి పోరాటం

పెద్దపల్లి, మే 21 :

మానేరు నదిలో ఇసుక తవ్వకాలపై చెన్నై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ సౌత్ బెంచ్ సంచలన తీర్పునిచ్చింది. పర్యావరణ అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు చేపట్టడం తప్పు అని స్పష్టం చేసింది. ఇసుక తవ్వకాలను నిలిపివేయాలని మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ కొనసాగించడాన్ని తీవ్రంగా తప్పుబట్టింది. ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన మైనింగ్, ఇరిగేషన్ శాఖలకు రూ.25 కోట్ల చొప్పున జరిమానా విధించింది. ఈ జరిమానాను మూడు నెలల్లోగా గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డుకు చెల్లించాలని ఆదేశించింది. పెద్దపల్లి, కరీంనగర్, జయశంకర్ జిల్లాల మీదుగా ప్రవహిస్తున్న మానేరు నదిలో ఇసుక తవ్వకాలు జరపడం చట్ట విరుద్ధమని, పర్యావరణ విధ్వంసానికి కారణమవుతుందని, పర్యావరణ అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్నారంటూ మానేరు పరిరక్షణ సమితికి చెందిన వారితోపాటు ఇతరులు మొత్తం ఐదు పిటిషన్లను ఎన్జీటీలో దాఖలు చేశారు. వీటిపై విచారించిన నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ చెన్నై సౌత్ బెంచ్ మూడు నెలల క్రితమే తీర్పును రిజర్వు చేసింది. మంగళవారం ఆ తీర్పును వెలువరించింది. కాగా, మానేరు నదిపై నిర్మిస్తున్న చెక్ డ్యాముల్లో ఇసుక నిల్వలు ఉన్నాయని, వాటిని తొలగించాల్సి ఉంటుందని సంబంధిత అధికారుల కమిటీ గత ప్రభుత్వ హయాంలో నివేదిక సమర్పించింది. పెద్దపల్లి జిల్లాలో 25 ఇసుక రీచులను గుర్తించారు. ఈ రీచుల్లో రెండు మీటర్ల లోతు వరకు 1,32,67,620 క్యూబిక్ మీటర్ల ఇసుకను తోడేందుకు 2022 జనవరి 11న టీఎసఎండీసీ టెండర్లను ఆహ్వానించింది. పలువురు కాంట్రాక్టర్లు టెండర్లలో పాల్గొని ఇసుక రీచులను దక్కించుకోగా 2023 డిసెంబరు నెలాఖరు వరకు ఇసుక తవ్వకాలకు డిస్ట్రిక్ట్ లెవల్ శాండ్ కమిటీ(డీఎల్ఎస్సీ) అనుమతి ఇచ్చింది. ఆ మేరకు గడువు పూర్తయిన తర్వాత కూడా డంపుల్లో ఉన్న ఇసుకను తరలించారు. కరీంనగర్, జయశంకర్ భూపాపల్లి జిల్లాల్లోనూ క్వారీలను గుర్తించి ఇసుక తవ్వకాలు చేపట్టారు.

క్వారీలను రద్దు చేయాలని కోరినా..

ఇసుక తవ్వకాలతో భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయని, ఓవర్ లోడ్‌తో రోడ్లు ధ్వంసం అవుతున్నాయని, దుమ్ము, ధూళితో ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని, ఇసుక లారీలతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని, క్వారీలను రద్దు చేయాలని మానేరు పరివాహక ప్రాంత ప్రజలు ఆందోళనలు నిర్వహించారు. అప్పటి ప్రభుత్వానికి పలుసార్లు మొరపెట్టుకున్నా వినకపోవడంతో మానేరు పరిరక్షణ సమితికి చెందిన సభ్యులతో పాటు కరీంనగర్ జిల్లాకు చెందిన పలువురు చెన్నై ఎన్జీటీ కోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. విచారణ జరిపిన కోర్టు పర్యావరణ అనుమతులపై పలుమార్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించినప్పటికీ ఇందుకు సంబంధించిన ఆధారాలను మాత్రం ప్రవేశపెట్టలేదు. గతంలోనే మానేరు ఇసుక తరలింపును నిలిపివేయాలని ఎన్జీటీ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అయినప్పటికీ గత ప్రభుత్వం ఇసుక మాఫియాకు అనుకూలంగా వ్యవహరించి తవ్వకాలకు సానుకూలంగా వ్యవహరించింది. దీనిపై తాజాగా తీర్పు వెలువరించిన కోర్టు.. మానేరులో ఇసుక తవ్వకాలను నిలిపివేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శిని ఆదేశించింది. అమలు నివేదికను సమర్పించేందుకు ఈ కేసు విచారణను సెప్టెంబరు 23కు వాయిదా వేసింది.

మేడిగడ్డపై జియోట్యూబ్ వాల్!

జియోట్యూబ్ చుట్టూ గ్యాబియన్ బాక్సుల ఏర్పాటు.. 500 మీటర్ల పొడవు.. 2.5 మీటర్ల ఎత్తుతోతాత్కాలిక కట్ట

కన్నెపల్లి పంప్‌హౌస్ వద్ద కట్ట నిర్మాణం

రూ.10 కోట్ల వ్యయం అంచనా

నవంబరులో ప్రారంభం.. నెలలో పూర్తి

మేడిగడ్డ మరమ్మతు పనులు వచ్చే ఏడాది జూన్‌లో పూర్తయ్యే చాన్స్

నేడు ఇరిగేషన్ అధికారులతో

జియో ట్యూబ్ సంస్థల ప్రతినిధుల భేటీ

హైదరాబాద్, మే 21 (ఆంధ్రజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణ పనులు ఇప్పట్లో పూర్తయ్యే అవకాశం లేకపోవడంతో దానికి ఎగువ భాగంలో జియోట్యూబ్ టెక్నాలజీతో కట్టను నిర్మించాలని ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది. జియోట్యూబ్ టెక్నాలజీలో.. ఇసుకను నింపిన ట్యూబ్ చుట్టూ రక్షణగా గ్యాబియన్ బాక్సులు (రాళ్లతో నింపిన కంచె) ఏర్పాటు చేయనున్నారు. పలు దేశాల్లో ఈ టెక్నాలజీని వినియోగిస్తున్నారు. దేశంలో ప్రధానంగా బ్రహ్మపుత్ర బేసిన్‌లో వరదల నివారణకు కరకట్టలుగా జియోట్యూబ్‌లను వినియోగిస్తున్నారు. గోదావరి వరదల నివారణపై అధ్యయనం చేయడానికి తెలంగాణ నీటిపారుదల శాఖ అధికారులు బ్రహ్మపుత్ర బేసిన్‌లో పర్యటించిన సమయంలో దీనిని గుర్తించారు. ఇప్పుడు మేడిగడ్డకు ఎగువన వాటిని నిర్మించాలని ప్రతిపాదించారు. మేడిగడ్డ బ్యారేజీలో నిల్వ చేసే నీటిని ఎత్తిపోయడానికిగాను బ్యారేజీకి 17 కిలోమీటర్ల దూరంలో కన్నెపల్లి పంప్‌హౌసను నిర్మించిన విషయం తెలిసిందే. సరిగ్గా ఈ పంప్‌హౌస్ వద్దే జియోట్యూబ్ కట్టను నిర్మించి అక్కడి నుంచే నీటిని పంప్‌హౌసకు మళ్లించనున్నారు. కన్నెపల్లి పంప్‌హౌస్ ప్రాంతంలో గోదావరి నది 500 మీటర్ల పొడవు దాకా ప్రవహిస్తూ ఉంటుంది. దీంతో 500 మీటర్ల పొడవు, 2.5 మీటర్ల ఎత్తుతో కట్టను నిర్మించనున్నారు. దీనికోసం రూ.10 కోట్ల దాకా వ్యయం అవుతుందని అధికారులు అంచనా వేశారు. సాధారణంగా గోదావరికి అక్టోబరు–నవంబరు దాకా భారీగా వరదలు ఉంటాయి. ఆ సమయంలో బ్యారేజీల్లో నీటిని నిల్వ చేయకుండా.. వచ్చిన వరదను వచ్చినట్లు దిగువకు వదులుతుంటారు. ఆ సమయంలో వచ్చే భారీ వరదను అడ్డుకొని, నింపే సామర్థ్యం బ్యారేజీలకు ఉండదు. బ్యారేజీల నిర్మాణం కూడా వచ్చిన వరదను వచ్చినట్లే దిగువకు పంపిస్తూ.. వరద తగ్గుముఖం పట్టాక నీటిని నిల్వ చేసి మళ్లించడానికి ఉద్దేశించిందే. కానీ, మేడిగడ్డ బ్యారేజీ దెబ్బతిన్న నేపథ్యంలో పునరుద్ధరణ పనులు చేపట్టడానికి నవంబరు తర్వాతే అవకాశం ఉంటుంది. ఈ ఏడాది నవంబరులో పునరుద్ధరణ పనులు ప్రారంభిస్తే.. 2025 జూన్‌లోపు పూర్తయ్యే అవకాశాలుంటాయి. దీంతో ఈలోగా జియోట్యూబ్ టెక్నాలజీతో తాత్కాలిక కట్టను నిర్మించి, యాసంగి అవసరాలకు నీటిని వినియోగించాలనే యోచనలో ప్రభుత్వం ఉంది.

వరదలు తగ్గుముఖం పట్టాక కట్ట నిర్మాణం..

గోదావరికి వరదలు ఏటా జూన్ నెలాఖరు, జూలైలో మొదలై అక్టోబరు, నవంబరు దాకా కొనసాగుతాయి. దీంతో అక్టోబరు, నవంబరులో వరదలు తగ్గుముఖం పట్టిన తరువాత.. తాత్కాలిక జియోట్యూబ్ కట్ట నిర్మాణ పనులు ప్రారంభించే అవకాశం ఉంది. ఇసుక నింపిన ట్యూబులను మధ్యలో పేర్చి, చుట్టూ రాళ్లతో నింపిన ఇనుప కంచెల బాక్సులను రక్షణగా ఏర్పాటు చేయనున్నారు. ఈ టెక్నాలజీతో కలిగే ప్రయోజనంపై బుధవారం జియో ట్యూబ్ సంస్థలకు చెందిన ప్రతినిధులు నీటిపారుదల శాఖ అధికారులతో సమావేశం కానున్నారు. కట్ట నిర్మాణం కోసం అయ్యే వ్యయం అంచనాలు తెప్పించుకొని, బోర్డు ఆఫ్ చీఫ్ ఇంజనీర్ (బీవోసీఈ)లో చర్చించి, తుది నిర్ణయం తీసుకోవాలని నీటిపారుదల శాఖ యోచిస్తోంది. కాగా, పంప్‌హౌస్ వద్దే 2.5 మీటర్లతో కట్ట నిర్మిస్తే.. పంపులకు అవసరమైన నీరు అందుతుందని అధికారులు అంచనాకు వచ్చారు. ప్రాణహిత నది గోదావరిలో కలిసే చోట దిగువనే కన్నెపల్లి పంప్‌హౌస్ ఉంది. దీనికి వరదల సమయంలో నేరుగా నీరందే అవకాశం ఉన్నప్పటికీ.. వరదలు తగ్గుముఖం పట్టగానే మేడిగడ్డలో నిల్వ చేసి.. బ్యాక్ వాటర్‌ను పంపింగ్ చేసేవారు. కానీ, మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణ ఇప్పట్లో సాధ్యం కాకపోవడంతో జియో ట్యూబ్ టెక్నాలజీతో కట్ట నిర్మాణం చేపడుతున్నారు. అంతా సవ్యంగా జరిగి నవంబరులో నిర్మాణ పనులు ప్రారంభిస్తే.. డిసెంబరులో పూర్తవుతాయని అంచనా వేస్తున్నారు. 2025 జూన్ లేదా జూలై వరకు పంపింగ్ పూర్తి చేశాక.. ఈ కట్టను తొలగిస్తారు. ఏటా జూన్‌లో లేదా జూలైలో భారీ వరదలు వస్తే.. తాత్కాలిక కట్ట అంతా కొట్టుకుపోయే ప్రమాదం ఉండటమే ఇందుకు కారణం. ఈలోగా మేడిగడ్డ పునరుద్ధరణ పూర్తికాకపోతే తొలగించిన ట్యూబ్‌లు, గ్యాబియన్ బాక్సులతో మళ్లీ కట్టను నిర్మిస్తారు. తొలగించి..మళ్లీ మళ్లీ వినియోగించుకునే అవకాశంతోపాటు దాదాపు 30–40 ఏళ్లపాటు ట్యూబ్‌లను వాడుకునే వెసులుబాటు ఉండడమే ఈ టెక్నాలజీ ప్రత్యేకత అని అధికారులు తెలిపారు. ఆస్ట్రేలియాతో పాటు వివిధ దేశాల్లో వీటి వినియోగం సమర్థంగా ఉండటంతో రాష్ట్రంలోనూ మేడిగడ్డలో వీటిని వినియోగించాలని నిర్ణయించారు.

బ్యారేజీకి తాత్కాలిక మరమ్మతులు..

తాత్కాలిక కట్ట నిర్మాణం జరిపేలోగానే మేడిగడ్డ బ్యారేజీకి తాత్కాలిక మరమ్మతులు (పునాది కింద బొరియలు మూసే పని) చేపట్టనున్నారు. బ్యారేజీ సీపేజీలకు ఈ బొరియలే కారణమని అధికారులు ఇప్పటికే గుర్తించారు. గ్రౌండ్ పెనట్రేటింగ్ రాడార్ (జీపీఆర్), ఎలక్ట్రో రెసిస్టివిటీ టెస్ట్ (ఈఆర్‌టీ) పరీక్షల నివేదికలు ప్రభుత్వం వద్ద ఉండటంతో వాటి ఆధారంగా బ్యారేజీకి తాత్కాలిక మరమ్మతులు చేయనున్నారు. కాగా, బ్యారేజీలోని ఏడో బ్లాకు కుంగిపోవడంతో ఆ బ్లాకు స్థానంలో కొత్త బ్లాకు నిర్మించాలా? లేక కుంగిన పిల్లర్లు తొలగించి, కొత్త పిల్లర్లు నిర్మించాలా? అనే దానిపై జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ (ఎన్‌డీఎసఏ) నిపుణుల పూర్తి నివేదికలో తేలనుంది. అంతేకాకుండా బ్యారేజీల స్థితిగతులపై కేంద్ర సంస్థలు చేసే అధ్యయనం ద్వారా కూడా స్పష్టత రానుంది.

ఆ రెండు బ్యారేజీలపైనా ఫుల్ ఫోకస్

కాళేశ్వరం ప్రాజెక్టులోని సుందిళ్ల, అన్నారం బ్యారేజీలపైనా అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో దృష్టి పెట్టింది. ఈ సీజన్‌లో వీటి మరమ్మతులు పూర్తిచేసి, అక్టోబరులో ప్రధాన గోదావరికి వరద తగ్గుముఖం పట్టిన తర్వాత బ్యారేజీల్లో నీటిని నిల్వ చేయాలనే లక్ష్యంతో ఉన్నారు. ఆ సమయంలో అన్నారంలో 11 మీటర్ల దాకా, సుందిళ్లలో 9 మీటర్ల దాకా నీటిని నిల్వ చేసుకుంటే పంపింగ్‌కు అనుకూలంగా ఉంటుందని అధికారులు అంటున్నారు. ప్రధానంగా యాసంగి పంటల సాగుతోపాటు వేసవిలో తాగునీటి అవసరాలకు ఈ నీటిని వినియోగించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన.డాక్టర్ తెల్లం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులు అర్పించిన భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు మరియు మండల నాయకులు రత్నం రమాకాంత్,కొండిశెట్టి కృష్ణమూర్తి,చింతాడి చిట్టిబాబు,పెద్దినేని శ్రీనివాస్,నర్రా రాము, భీమవరపు వెంకటరెడ్డి, ఎక్స్ ఎంపిటిసి చేగొండి శ్రీనివాస్, కృష్ణార్జునరావు, ఇందుల రమేష్, మామిడి పుల్లారావు, చింతాడి రామకృష్ణ, యూత్ నాయకులు గాడి విజయ్, ఆకుల వెంకట్, మహిళ నాయకురాలు కేతినేని లలిత తదితరులు పాల్గొన్నారు.

పందుల పెంపకం కోసంఎరుకల కులస్తులకు ప్రత్యేక బడ్జెట్ కేటాహించాలి

ఎరుకల ప్రజా సమితి జిల్లా అధ్యక్షులు ఉంద్రాళ్ళ ఎల్లయ్య

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల పట్టణం.మంగళవారం తెలంగాణ ఎరుకల ప్రజా సమితి మంచిర్యాల జిల్లా కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్నాథుల సంతోష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ఎరుకల ప్రజా సమితి జిల్లా అధ్యక్షులు ఉంద్రాళ్ళ ఎల్లయ్య హాజరై మాట్లాడుతూ , గత టి ఆర్ ఎస్ ప్రభుత్వము తెలంగాణలో నివసిస్తున్న ఎరుకల కులస్తులు కోసం, ప్రత్యేక బడ్జెట్ ని కేటాయించి, మండలాల వారిగా సొసైటీలు ఏర్పాటు చేసుకున్నట్లు అయితే ప్రతి కుటుంబానికి 10 లక్షల చొప్పున పందుల పెంపకానికి రుణాలు ఇప్పించి, వారికి షెడ్లు కూడా నిర్మించి పందుల పెంపకం చేసుకొని జీవనోపాధి గడిపే విధంగా టి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రకటించింది.కానీ అది అమలు కాలేదు. కాబట్టి ఆ జీవోను వెంటనే ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి గత ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ ని వెంటనే విడుదల చేసి, తెలంగాణలో నివసిస్తున్న ఎరుకల కులస్తుల కోసం ప్రత్యేకంగా పందులు పెంపకాలను ప్రతి కుటుంబానికి 10 లక్షల రుణాలు ఇప్పించి వారిని ఆదుకోవాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఉంద్రాళ్ళ ఎల్లయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దుగ్యాల సంతోష్, ప్రధాన కార్యదర్శి జగన్నాథుల సంతోష్, నాయకులు సంతోష్, జగన్నాథం బాబు , మహేష్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులను ఆశీర్వదించిన పలువురు

జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు

ప్రజా గొంతుక /తెలంగాణ బ్యూరో

శంషాబాద్ మున్సిపాలిటీ మార్కెట్ కమిటీ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ ముదిరాజ్ (బన్నీ) కూతురు శ్రీ మహా, కుమారుని శ్రీమణి,జన్మదినం సందర్భంగా శంషాబాద్ మున్సిపాలిటీ లోని కూరగాయల మార్కెట్ లో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారి స్వగృహంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలువురు ప్రజా ప్రతినిధులు కుమారుని ఆశ్వీరాదించి దీవించారు. ఈ కార్యక్రమంలో పెద్దగాండు నరేందర్ , మేకల ఆనంద్ ముదిరాజ్ , కృష్ణ రెడ్డి ,సతీష్ ముదిరాజ్ శ్రీనివాస్ రెడ్డి రాఘవేందర్ రెడ్డి నరేందర్ బొబ్బిలి కుమార్ తదితరుల పాల్గొన్నారు.

అలంపూర్,సబ్-డివిజన్ విద్యుత్,శాఖవారివిజ్ఞప్తి

నాణ్యమైన,నిరంతరాయ విద్యుత్ సరఫరా కొనసాగింపుకొరకువిద్యుత్,సరఫరాలోఅంతరాయం...

ప్రజా గొంతుక న్యూస్జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా.

జోగులాంబగద్వాలజిల్లా అలంపూర్ సబ్ డివిజన్ విద్యుత్ శాఖ పరిధిలో

మే 22.2024 బుధవారం నఉదయం07:00గంటల నుంచి10:00గంటలవరకు 33 కె.వి అలంపూర్ టౌన్ ఫీదరు పరిధిలో ప్రతివర్షాకాలపుబుతుపవనాలకు ముందస్తుగా చేపట్టేమరమ్మత్తుపనుల్లోభాగంగాఒరిగిన విద్యుత్,స్థంబాలనుసరిచేయు పనులు మరియు మిడిల్,పోల్స్ఎత్తేపనులు అలాగే లైన్లను తాకే చెట్లకొమ్మలనుతొలగించే పనులుచేయటంజరుగుతుంద నీ విద్యుత్ శాఖ ఏడిఈ సయ్యద్ చిన్న మక్బుల్ భాష పత్రికా ప్రకటనలోతెలియజేశారు.కావున 33/11 కెవి భీమవరం సబ్-స్టేషన్ పరిధిలోని భీమవరం, క్యాతురు, ఉట్కూర్ గ్రామాలకు మరియు లింగనవాయి గ్రామ రైతులకు ఉదయం 07:00 నుంచి 10:00 గంటల వరకు విద్యుత్ సరఫరాలోఅంతరాయం ఉంటుందనితెలియచేశారు.

కావు పైన తెలిపిన సమయాలలో విద్యుత్తు అంతరాయమునకు,విద్యుత్,వినియోగదారులు, ప్రజలు విద్యుత్ శాఖ అధికారులకు సహకరించగలరనీ ఆయన తెలియజేశారు.

చర్ల మండలంలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాచర్ల మండలం మాజీ ప్రధానమంత్రి భారతరత్న దేశానికి కంప్యూటర్ ను పరిచయం చేసిన మేధావి దేశం కోసం ప్రాణాలర్పించిన మహానేత స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా వారికి చర్ల మండల కాంగ్రెస్ నాయకులు ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు నల్లపు దుర్గా ప్రసాద్,మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల విజయ భాస్కర్ రెడ్డి మరియు మహిళా మండల అధ్యక్షురాలు, మడకం పద్మ,,సీనియర్ కాంగ్రెస్ నాయకులు చీమలమర్రి మురళి, బండి వేణు, తాండవ రాయుడు,ఆవుల పుల్లారావు,ఇర్ప శ్రీనివాస్ రావు,పటేల్, పూనెం రామారావు,వెంకటేశ్వర్లు,ప్రసాద రెడ్డి, మాజీ.ఎంపీటీసీ అల్లం ఈశ్వర్, బొల్లా వినోద్, చినిగిరి సుధాకర్, కడియం లోహిత్,కోడిరెక్కల వెంకట్, వెంకన్న,కల్లూరి నాగేశ్వరావు,వీరభద్రమ్, చిట్టీ బాబు, గోవింద్ మరియు బూత్ సభ్యులు, గ్రామ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు, రూంజా రాజా తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ తరగతులకు సహకరించిన వారికి కృతజ్ఞతలు

గోకినేపల్లి వెంకటేశ్వరరావు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి.

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

CPI (ML) మాస్ లైన్
ఖమ్మం జిల్లా రాజకీయ తరగతులు

వైరా పట్నంలో అమరవీరుల నగర్ మిట్టపల్లి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా రాజకీయ తరగతులు విజయవంతంగా జరగటానికి ఆర్థికంగా, హార్దికంగా సహకరించిన పట్టణ ప్రముఖులకు, శ్రేయోభిలాషులకు, అభిమానులకు పార్టీ జిల్లా కమిటీ,వైరా డివిజన కమిటీల నుండి ప్రత్యేక ధన్యవాదములు, కృతజ్ఞతలు తెలుపుతున్నామని జిల్లా కార్యదర్శి గోకినే పల్లి వెంకటేశ్వరరావు, వైరా డివిజన్ కార్యదర్శి కే అర్జున్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. మే నెలలో ఎండలు తీవ్రంగా ఉన్నప్పటికీ పార్టీ కార్యకర్తలు, సభ్యులు నిర్వహించిన సన్నాహక జనరల్ బాడీ లకు హాజరైనారని, అదేవిధంగా క్లాసుల ఏర్పాట్లలో, వంటావార్పు నిర్వహణలో శ్రమకోర్చి పని చేశారని, వారిలో ఐఎఫ్టియు, పిఓడబ్ల్యు,పివైఎల్, ఏఐపీకేఎస్, ఏఐపీకేఎంఎస్ , పిడిఎస్యు కార్యకర్తలు కృషి చేశారని,వారికి ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామన్నారు.

బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

/బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు బండిగారి శ్రీధర్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

రాష్ట్రంలో సమగ్ర కులగనణ చేపట్టి.బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే.స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ విద్యార్థి సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు బండిగారి శ్రీధర్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. చౌటుప్పల్ మండల కేంద్రంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు సమగ్ర కులగణన చేపట్టాలన్నారు. కులగణన చేపట్టడానికి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 26ను విడుదల చేసికులగణన చేపట్టడానికి కావాల్సిన బడ్జెట్ ను కూడా విడుదల చేసిందని గుర్తుచేశారు. రాష్ట్రంలో పార్లమెంటు ఎన్నికలు ముగిసినందున తక్షణమే ప్రభుత్వం ఎన్నికల కమిషన్ అనుమతి తీసుకుని ఎన్నికలకు ముందే విడుదల చేసిన జీవో 26 ప్రకారం తక్షణమే కులగణన ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కులగణన చేపట్టిన తర్వాతనే గ్రామపంచాయతీ, మండల, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన విజ్ఞప్తి చేశారు.కులగణన లేకుండా, బీసీ రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే బీసీలు రాజకీయంగా తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. బీసీలు ఆర్థికంగా లేరనే నెపంతో గత అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంటు ఎన్నికల్లో బీసీలకు టికెట్లు ఇవ్వలేదని,కనీసం స్థానిక సంస్థల ఎన్నికల్లో అయినా బీసీలు పోటీ చేయడానికి అవకాశం రావాలంటే జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే ఎన్నికలకు వెళ్లాలని సూచించారు.

రాజీవ్ గాంధీ కి ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజాగొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

మాజీ ప్రధాని, స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్బంగా మధిర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది స్వర్గీయ రాజీవ్ గాంధీ మాత్రమేనని అంతే కాకుండా అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారతదేశాన్ని నిలిపిన ఘనత కూడా రాజీవ్ గాంధీదే నని గుర్తు చేసారు.అంతే కాకుండా భారతదేశానికి ఒక దిక్సూచిగా గాంధీ కుటుంబ సంభ్యులు నిలిచారని, ఐటీ రంగాన్ని దేశానికి పరిచయం చేసి విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందని అన్నారు. ప్రపంచంలో ఎక్కడో పుట్టిన కంప్యూటర్ రంగాన్ని దేశానికి పరిచయం ఎంతో మంది విద్యార్థులు సాంకేతిక విద్యను నేర్చుకులనేలా చేసింది కూడా రాజీవ్ గాంధీ నేనని చెప్పుకొచ్చారు. దేశ యువతను సాంకేతిక రంగం వైపు మళ్ళించమే కాకుండా ప్రపంచ దేశాల ప్రముఖ కంపెనీలకు భారతీయులనే సీఈవోలుగా ప్రాతినిధ్యం వహించే స్తాయికి దేశాన్ని ముందకు నడిపించారని అన్నారు.

ఈ కార్య క్రమంలో మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు దారా బాలరాజు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ కౌన్సిలర్ కోన ధని కుమార్, మునుగోటి వెంకటేశ్వరరావు మాజీ సర్పంచులు కర్నాటి రామారావు, పులిబండ్ల చిట్టిబాబు, బొమ్మకంటి హరిబాబు మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ జాకీర్ హుస్సేన్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జహంగీర్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చి రామయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాటిబండ్ల సత్యంబాబు, దుంప వెంకటేశ్వర రెడ్డి, నిడమనూరు వంశీకృష్ణ, పారుపల్లి విజయ్ కుమార్, రంగా శ్రీనివాసరావు, సంగయ్య, దేవి శెట్టి రంగా, యన్నం కోటేశ్వరరావు, ఎర్రగుంట రమేష్, తన్నీరు రామకృష్ణ మహిళా కాంగ్రెస్ నాయకురాలు బాహటం వనజ డివిజన్ అధ్యక్షులు షేక్ బాజీ, తలుపుల వెంకటేశ్వర్లు, బిట్రా ఉద్దండయ్య, మాగం ప్రసాద్, బండారి నరసింహారావు, ఆదిమూలం శ్రీనివాసరావు, బొల్లెద్దు రాజేంద్ర, ఎండి రహీం, రామారావు, మోదుగు బాబు, కోట డేవిడ్, సిద్ధంశెట్టి సందీప్, తుమ్మల శ్రీనివాసరావు, గుండె మెడ బాలాజీ, జమీల్ పాష మొదలవారు పాల్గొన్నారు.

రైతులకు గుడ్ న్యూస్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు గుడ్ న్యూస్ చెప్పింది. ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం క్వింటాలుకు 500 రూపాయల బోనస్ క్యాబినెట్లో సన్న వడ్లకు ఎకరాలో పండిన ప్రతి క్వింటాకు 500 రూపాయల బోనస్ ప్రకటిస్తున్నట్లు అది కూడా ఈ సీజన్ నుంచే మొదలవుతున్నట్లుగా ఆ బాధ్యతలను కలెక్టర్ల మీద పెట్టినట్లుగా క్యాబినెట్ ఆమోదం పొంది ఉన్నది దయచేసి రైతులు ఈ యొక్క సదుపాయాన్ని వినియోగించుకొని సాధ్యమైనంత వరకు సన్న వడ్లను వేసి 500 బోనస్ పొందగలరని రైతులను కోరుకుంటూ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్కకి ,తుమ్మల నాగేశవరరావుకి,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా రైతు కాంగ్రెస్ అధ్యక్షులు ఏలూరు కోటేశ్వరరావు. రైతు కాంగ్రెస్ జిల్లా ఉప అధ్యక్షులు ఇందల గోపాల బుచ్చిబాబు. ఒక ప్రకటనలో తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

తీన్మార్ మల్లన్న గెలుపు కోసం జోరుగా ప్రచారం

ప్రజా గొంతుక ప్రతినిధి /బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంఉమ్మడి వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న కు మద్దతుగా ప్రచారంలో భాగంగా మండలం బచ్చన్న పేట మండలం కట్కూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు స్టేట్ కిసాన్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్ ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ప్రజలగొంతుక, నిరంతరం ప్రజలు కోసం తపించే వ్యక్తి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లన్న కి మొదటి ప్రాధన్యత ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు, ఈ కార్యక్రమంలో కట్కూరు గ్రామ శాఖ అధ్యక్షుడు, పుట్ట నరసింహులు, సీనియర్ నాయకులు,పిట్టల శ్రీనివాస్, నాయకులు యాదగిరిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కోట్ల విలువచేసే ప్రభుత్వ చెరువు భూమిని కాపాడాలి

-కొండా చరణ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

చర్ల మండల కేంద్రంలో ఉన్న మొగల్లపల్లి లో సుమారు 20 ఎకరాల ప్రభుత్వ చెఋవు భూమి ఆక్రమణకు గురి కాకుండా కాపాడాలని చర్ల ఎమ్మార్వో కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా భద్రాచలం డివిజన్ పార్టీ కార్యదర్శి కొండా చరణ్ మాట్లాడుతూ కోట్ల విలువచేసే 20 ఎకరాల ప్రభుత్వ చెరువు భూమిని కాపాడాలనీ 2011 లో ప్రభుత్వ భూమిగా ఉన్న చెరువు భూమి 2017లో ఇతరులకు పట్టా ఎట్లా అయ్యిందనీ

ఇది ప్రభుత్వ భూమినా లేక ప్రైవేటు వ్యక్తుల భూమినా అనేది రెవిన్యూ వారు తేల్చాలనీ అనుమతులు లేకుండా భారీ యంత్రాలతో రాత్రి పగలు జరుగుతున్న మట్టి తవ్వకాలను, చేరువు చదును ను పనులను ఆపాలనీ తీసిన కాలువలను పూడ్చాలనీ చెరువులో పనులు చేపిస్తున్న వ్యక్తిని విచారించి ఆధారాలు పరిశీలించి ఈ సమస్యను పరిష్కరించాలనీ సర్వే జరిపి సరిహద్దులు పెట్టి ప్రభుత్వ చెరువు భూమిలో ప్రభుత్వ భూమి అని రెవెన్యు బోర్డు పెట్టాలి ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోవాలి లేనియెడల భవిష్యత్తులో ప్రభుత్వ భూముల రక్షణకై పోరాటాలు చేస్తా0 అని ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కొండా కౌశిక్ , పార్టీ మండల నాయకులు చేన్నం మోహన్ మెహమధ బోడా సందీప్ రూప తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికులసమస్యలు పరిష్కరించాలి.కొండ చరణ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

చర్ల మండలంలో ఐ ఎఫ్ టి యు బృందం పలు గ్రామ పంచాయితీలు పర్యటించి చర్ల మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులకు గత మూడు నెలలుగా జీతాలు రావడంలేదని పెండింగ్లో ఉన్న మూడు నెలల జీతాలను వెంటనే విడుదల చేసి కార్మికులకు ఇవ్వాలని అన్నారు గత సంవత్సరం జూన్ నెలలో గ్రామపంచాయతీ కార్మికులు వారి హక్కుల కోసం సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె జరిగిందని అందులో భాగంగానే చర్ల గ్రామపంచాయతీ కార్మికులు కూడా సమ్మెలో పాల్గొన్నారనీ దాదాపుగా 35 రోజులపాటు కార్మికుల సమ్మెలో పాల్గొన్నారని అన్నారు వర్షాకాలం అయినందున కరోనా విపరీతంగా ప్రజలను పట్టిపీడిస్తున్న కారణంగా పరిసరాల పరిశుభ్రత అత్యవసరమైనందున అధికారుల సూచన మేరకు కార్మికులు విధుల్లోకి చేరారని అన్నారు.గ్రామపంచాయతీ కార్మికులు పడుతున్న బాధలు ఇబ్బందులు అధికారులకు తెలవనివి కాదని కాబట్టి అధికారులు మానవతా దృక్పథం తోటి ఆలోచించి సమ్మె కాలపు జీతాలను కార్మికులకు చెల్లించాలని కోరారు అంతేకాకుండా కార్మికులపై అధికారుల ప్రజా ప్రతినిధుల వేధింపులు ఆపాలని అక్రమ తొలగింపులు నిలిపివేయాలని ప్రభుత్వ సెలవులు వర్తింపజేయాలని ఎనిమిది గంటల పని విధానం అమలు జరపాలని ప్రతినెల నిర్దేశిత తేదీల్లో జీతం అకౌంట్లో వేయాలని కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని అన్నారు మున్సిపల్ వర్కర్స్ గ్రామపంచాయతీ వర్కర్లు చేసేది ఒకే రకమైన పని అని కాబట్టి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అన్నారు ఈ కార్యక్రమంలో సంఘం మండల నాయకులు కొండా కౌశిక్ చెన్నమ్ మోహన్, కల్యాణ్,కృపాల్,నాగమణి, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు

ధర్మ సమాజ్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలి

-ధర్మ సమాజ్ పార్టీ బైక్ ర్యాలీని విజయవంతం చేయాలి

ప్రజా గొంతుక ప్రతినిధి/ షేక్ షాకీర్ /నల్లగొండ జిల్లా/ నాగార్జున సాగర్ నియోజక వర్గం

ధర్మ సమాజ్ పార్టీ నాగార్జునసాగర్ నియోజకవర్గ నాయకులు తలారి శంకర్

వరంగల్ ఖమ్మం నల్గొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా నల్లగొండ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ ప్రచారంలో భాగంగా ధర్మ సమాజ్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి బరిగెల దుర్గాప్రసాద్ మహారాజ్ ని గెలిపించాలని కోరుతూ ఈనెల 22న నిర్వహించనున్న బైక్ ర్యాలీకి ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరుగుతుంది కావున విద్యా వంతులు మేదావులు నాయకులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గోని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ధర్మ సమాజ్ పార్టీ నాగార్జునసాగర్ నియోజకవర్గ నాయకులు తలారి శంకర్ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ: కాంగ్రెస్, బిజెపి ,టిఆర్ఎస్ పార్టీల, అభ్యర్థులు కేవలం నామ మాత్రమే కానీ వారు పార్టీలకు విద్యావంతులకు మధ్య బానిసలుగా మధ్యవర్తులుగా ఉంటారు కానీ మన సమస్యల పరిష్కారం కోరకు ఏ రోజు కూడా పెద్దల సభలో చర్చించిన దాఖలాలు లేవన్నారు.కావున బీసీ ఎస్సీ ఎస్టీల అభ్యర్థి ధర్మసమాజ్ పార్టీ బలపరిచిన దుర్గాప్రసాద్ మహారాజుకి పట్ట భద్రులందరూ మీ యొక్క ఓటు వేసి గెలిపించాలన్నారు ఎందుకంటే భారత రాజ్యాంగాన్ని మార్చడానికి ఈ మూడు పార్టీలు పనిచేస్తున్నాయని తెలియజేశారు.భారత రాజ్యాంగాన్ని రక్షించడానికి ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థి గత 13 సంవత్సరాలుగా విద్యా వంతులను చైతన్యం చేస్తూ విద్యా వైద్యం ఉపాధి అంశాల పైన పోరాడుతూ మరి ప్రజల సమస్యలు విద్యావంతుల సమస్యలు తెలిసినటువంటి వారు.కావున మీ యొక్క మొదటి ప్రాధాన్యత ఓటు సీరియల్ నెంబర్11 పైన ఓటు దుర్గాప్రసాద్ మహారాజుని గెలిపించాలని కోరారు.

ధర్మ సమాజ్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలి

ధర్మ సమాజ్ పార్టీ బైక్ ర్యాలీని విజయవంతం చేయాలి

ప్రజా గొంతుక ప్రతినిధి/ షేక్ షాకీర్ /నల్లగొండ జిల్లా/ నాగార్జున సాగర్ నియోజక వర్గం

ధర్మ సమాజ్ పార్టీ నాగార్జునసాగర్ నియోజకవర్గ నాయకులు తలారి శంకర్

వరంగల్ ఖమ్మం నల్గొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా నల్లగొండ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ ప్రచారంలో భాగంగా ధర్మ సమాజ్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి బరిగెల దుర్గాప్రసాద్ మహారాజ్ ని గెలిపించాలని కోరుతూ ఈనెల 22న నిర్వహించనున్న బైక్ ర్యాలీకి ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరుగుతుంది కావున విద్యా వంతులు మేదావులు నాయకులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గోని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ధర్మ సమాజ్ పార్టీ నాగార్జునసాగర్ నియోజకవర్గ నాయకులు తలారి శంకర్ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ: కాంగ్రెస్, బిజెపి ,టిఆర్ఎస్ పార్టీల, అభ్యర్థులు కేవలం నామ మాత్రమే కానీ వారు పార్టీలకు విద్యావంతులకు మధ్య బానిసలుగా మధ్యవర్తులుగా ఉంటారు కానీ మన సమస్యల పరిష్కారం కోరకు ఏ రోజు కూడా పెద్దల సభలో చర్చించిన దాఖలాలు లేవన్నారు.కావున బీసీ ఎస్సీ ఎస్టీల అభ్యర్థి ధర్మసమాజ్ పార్టీ బలపరిచిన దుర్గాప్రసాద్ మహారాజుకి పట్ట భద్రులందరూ మీ యొక్క ఓటు వేసి గెలిపించాలన్నారు ఎందుకంటే భారత రాజ్యాంగాన్ని మార్చడానికి ఈ మూడు పార్టీలు పనిచేస్తున్నాయని తెలియజేశారు.భారత రాజ్యాంగాన్ని రక్షించడానికి ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థి గత 13 సంవత్సరాలుగా విద్యా వంతులను చైతన్యం చేస్తూ విద్యా వైద్యం ఉపాధి అంశాల పైన పోరాడుతూ మరి ప్రజల సమస్యలు విద్యావంతుల సమస్యలు తెలిసినటువంటి వారు.కావున మీ యొక్క మొదటి ప్రాధాన్యత ఓటు సీరియల్ నెంబర్11 పైన ఓటు దుర్గాప్రసాద్ మహారాజుని గెలిపించాలని కోరారు.

సమ్మక్క సారలమ్మ తీన్మార్ మల్లన్న గెలవాలి

-ప్రత్యేక మొక్కులు చెల్లించిన మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి

ప్రజాగొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.

జరగబోయే పట్టభద్రుల ఎన్నికల్లో, తీన్మార్ మల్లన్న గెలుపొందాలని బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి సమ్మక్క సారలమ్మ తల్లులకు మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న కు ఓటు వేసి పట్టభద్రులు గెలిపించాలని కోరారు బచ్చన్నపేట మండలం నుండి పట్టభద్రుల ఓటు తీన్మార్ మల్లన్నకు వేసి గెలిపించాలని ప్రతి గ్రామంలో పట్టభద్రులను ఓట్లు అభ్యర్థించడం జరుగుతుందని, ప్రచారం చేయడంలో ప్రతి కార్యకర్త నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎంపిటిసి ఎండి మసూద్, ఎద్దు హరీష్ ,నజీర్, గంగారబోయిన శీను తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీ కి ఘన నివాళులు అర్పించిన నాయకులు

ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.

మహానేత రాజీవ్ గాంధీ కి, బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని, ఆధునిక భావాలు, నిర్ణయాత్మక శక్తి కలిగిన రాజీవ్గాంధీ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానిఅనిఅన్నారు.భారతదేశాన్ని శాస్త్ర సాంకేతిక రంగంలో రాజీవ్ గాంధీ అగ్రగామిగా నిల్పారని అన్నారు. కంప్యూటర్ విద్యను అమలు చేసే దేశంలోని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందని అన్నారు. గాంధీ కుటుంబం మొత్తం దేశానికి, దేశ ప్రజల సేవకై అంకితమైందని అన్నారు. రాజీవ్ గాంధీ 1991 మే 21 నాడు పెరంబదూర్ అనే గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా ఎల్.టీ.టీ.ఇ. చేసిన దాడిలో మరణించారు. అతని మృతికి దేశ వ్యాప్తంగా నిరసనలు ఏర్పడ్డాయి అని, వారి మృతి చెందిన ఈరోజును తీవ్రవాద వ్యతిరేక దినోత్సవంగా ప్రకటించబడింది అని అన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన కుటుంబం గాంధీ కుటుంబం అని అన్నారు. ఈ సందర్భంగా శివరాజ్ యాదవ్ ,ఎద్దు హరీష్ గంగరబోయిన శ్రీను ,మంత్రి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఐటీ రంగానికి పునాది వేసిన రాజీవ్ గాంధీ

వర్ధంతి సభలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

భారతదేశం ఐటీ రంగంలో విప్లవాత్మక విజయం సాధించడానికి పునాది వేసింది స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ అని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నారు స్వర్గీయ రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి సందర్భంగా మంగళవారం కోరుట్ల పట్టణంలోని కృష్ణారావు స్వగృహం జువాడి భవన్ లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ ఎంతో ముందు చూపుతో దార్శనికతతో ఐటీ రంగాను భారతదేశానికి రాజీవ్ గాంధీ పరిచయం చేశారని అన్నారు అనంతరం రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా అంజలి ఘటించారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంత మ్ రాజమ్ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ ఎంబేరి నాగభూషణం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజి సదానంద చారి ఆడెపు మధు మోర్తాడ్ లక్ష్మీనారాయణ మచ్చ కవిత సోగ్రాబి చదలు సత్యనారాయణ మ్యాకల నర్సయ్య ఏం బేరి సత్యనారాయణ చిటిమెల్లి రంజిత్ గుప్త రియాజ్ ఏ ఆర్ అక్బర్ చిట్యాల లక్ష్మీనారాయణ బలిజ శివ సరికెల్ల నరేష్ ఎం డి రజి తెద్దు విజయ్ భూమా చారి మధు చిట్యాల సందీప్ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

లోతైనదుక్కులపైరైతులకు అవగాహన సదస్సు..

వ్యవసాయ విస్తరణ అధికారి భరత సింహా.

ప్రజా గొంతుక న్యూస్, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల్ జిల్లా.

జోగులాంబగద్వాలజిల్లా అలంపురంనియోజకవర్గం ఇటిక్యాల మండల పరిధిలోని చాగాపురం గ్రామ రైతు వేదిక నందు వ్యవసాయ విస్తరణ అధికారి భరత్ సింహ ఆధ్వర్యంలో రైతులకు సమావేశం ఏర్పాటు చేసి లోతు దుక్కుల పైన అవగాహన కల్పించడం జరిగింది.

ఈసందర్భంగావ్యవసాయ విస్తరణ అధికారి భరత్సింహమీడియాతోమాట్లాడుతూ, మృగశిర కార్తిలో కురవవలసిన వానలు ఈ ఏడాది ముందుగా కృత్తికా కార్తిలోనేమొదలవడంతోరైతులులోతుదుక్కులు చేయడం ద్వారా భూమిలో నిద్రావస్థలోని, కోషస్థదశలోఉన్నచీడపీడలు, కలుపు మొక్కల విత్తనాలు ఎండవేడి మీకి చనిపోతాయని భరత సింహా రైతులకు తెలియజేయడంజరిగింది. తద్వారా పంటల సమయంలో కలుపు ఉద్భతి తగ్గుతుందనీ ఆయన తెలియజేశారు. లోతుగా దున్నడం వల్ల నేలలకి(భూమికి) నీరు నిలిచేశక్తిపెరుగుతుందనీనేలకోతకుగురికాకుండా చూడవచ్చుననినే లక్షారత్వాన్నికూడాతగ్గించవచ్చునని వ్యవసాయ విస్తరణ అధికారి భరత సింహా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు,తదితరులుపాల్గొన్నారు.

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి

CPI (ML) మాస్ లైన్
ఖమ్మం జిల్లా రాజకీయ తరగతులు

ప్రజా గొంతుక న్యూస్ :

మంచిర్యాల జిల్లా.రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ 33 వ వర్ధంతి పురస్కరించుకొని.వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళిలు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించి ఆయన స్మృతులు గుర్తు చేశారు రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడుతూ, భారతదేశాన్ని అభివృద్ధి పథ%శీ%లో నడిపించిన భారత ప్రధానుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు ఈ దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహా నాయకుడు అని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో టిపిసిసి కార్యదర్శి పిన్నంటి రఘునాథ్ రెడ్డి , జిల్లా అధికార ప్రతినిధి ఒడ్నాల శ్రీనివాస్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపతి రాజయ్య, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ ఏర్రం సాగర్ రెడ్డి ,మైనార్టీ అధ్యక్షులు అఫ్జల్ లాడెన్ ,సీనియర్ నాయకులు అబ్దుల్ అజీజ్ , గాండ్ల సమ్మయ్య, యాకూబ్ అలీ , గోపు రాజం,ఆకుల రాజయ్య , గోపతి బానేష్ , దికొండ శ్యామ్ గౌడ్ , బింగి శివ కిరణ్ , ఎర్రబెల్లి రాజేష్ ,పలిగిరి కనకరాజు , పుల్లూరి కళ్యాణ్ ,సంగ రవి , బుడిగ శ్రీనివాస్ ,మీసా కుమార్ , గంగాధరి చంద్రమోహన్ , బంగారి ప్రసాద్ , కనకం వెంకటేశ్వర్లు , కుర్మ సురేందర్ , ఆకుల వెంకటస్వామి , కుర్మ మహేందర్,భాస్కర్ ,కనకయ్య , మహిళ నాయకురాళ్ళు సునీత , శారద,కమల,సృజన, రాజేశ్వరి,తదితరులు పాల్గొన్నారు

రాజకీయ తరగతులకు సహకరించిన వారికి కృతజ్ఞతలు

ఖమ్మం జిల్లా రాజకీయ తరగతులు

గోకినేపల్లి వెంకటేశ్వరరావు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి.

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

వైరా పట్నంలో అమరవీరుల నగర్ మిట్టపల్లి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా రాజకీయ తరగతులు విజయవంతంగా జరగటానికి ఆర్థికంగా, హార్దికంగా సహకరించిన పట్టణ ప్రముఖులకు, శ్రేయోభిలాషులకు, అభిమానులకు పార్టీ జిల్లా కమిటీ,వైరా డివిజన కమిటీల నుండి ప్రత్యేక ధన్యవాదములు, కృతజ్ఞతలు తెలుపుతున్నామని జిల్లా కార్యదర్శి గోకినే పల్లి వెంకటేశ్వరరావు, వైరా డివిజన్ కార్యదర్శి కే అర్జున్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. మే నెలలో ఎండలు తీవ్రంగా ఉన్నప్పటికీ పార్టీ కార్యకర్తలు, సభ్యులు నిర్వహించిన సన్నాహక జనరల్ బాడీ లకు హాజరైనారని, అదేవిధంగా క్లాసుల ఏర్పాట్లలో, వంటావార్పు నిర్వహణలో శ్రమకోర్చి పని చేశారని, వారిలో ఐఎఫ్టియు, పిఓడబ్ల్యు,పివైఎల్, ఏఐపికేఎస్, ఏఐపికేఎంఎస్ , పిడిఎస్యు కార్యకర్తలు కృషి చేశారని,వారికి ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామన్నారు.

ఎస్సీ హాస్టల్ పక్కన కాలి స్థలంలో నిర్మించాలి.

ఎంపీటీసీ పుష్ప బాలకిషన్ గౌడ్.

ప్రజా గొంతుక ప్రతినిధి /బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని మరుగుదొడ్ల నిర్మాణంలో భాగంగా గతంలో బచ్చన్నపేట స్కూల్ గోడకు అనుకొని ఉన్న స్థలంలో నిర్మించడానికి ప్రయత్నించగా స్కూల్ పిల్లలకి గాని దాని ముందు మసీదు వచ్చే ముస్లింలకు ఇబ్బంది అవుతుందని, అక్కడ కొంతమంది డబ్బాలు వేసుకుని చిరు వ్యాపారాలు చేస్తూఉండడంతో బచ్చన్నపేట ఎంపీటీసీ పుష్ప బాల కిషన్ గౌడ్ మరి కొందరితో కలిసి కలెక్టర్ కు వినతిపత్రం అందించడంతో నిలిపివేశారు. దీనికి అనువైన స్థలం ఎస్సీ హాస్టల్ పక్కన, బంజారా భూమి ఉండడంతో ఇక్కడ నిర్మిస్తే ఎవరికి ఇబ్బందులు ఉండవని అధికారులు ఇట్టి స్థలంలో నిర్మించేందుకు కృషి చేయాలని వినతిపత్రం అందించారు.

తప్పిన పెను ప్రమాదం

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ ప్రతినిధి

అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల పూర్తికాని బ్రిడ్జి
వరి ధాన్యంతో వెళ్తున్న లారీ బోల్తా

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ పరిధిలో రాయికల్ కు మైతాపూర్ మధ్య నిర్మించిన బ్రిడ్జి వద్ద వరి ధాన్యం లోడుతో వెళ్తున్న లారీ బోల్తా పడటం జరిగింది డ్రైవర్ సురక్షితంగా బయటపడ్డాడు కానీ వరి ధాన్యం సంచులన్నీ చిరిగి నేలపాలు అవ్వడం జరిగింది అటుగా వెళుతున్న స్థానిక కౌన్సిలర్ తురగ శ్రీధర్, వల్లకొండ మహేష్ గౌడ్ , కుర్మ మహిపాల్ మరియు ప్రజలు,రైతులు స్పందించడం జరిగింది వారు మట్లాడుతూ బ్రిడ్జి వర్క్ నత్తనడకన నడుస్తుందని అధికారులు మరియు కాంట్రాక్టర్ నిర్లక్షం వల్లే ఈ ప్రమాదం జరిగింది అన్నారు, సంవత్సరం గడుస్తున్న ఇంకా పనులు పూర్తి కాలేదని గత వారం రోజుల నుండి మళ్ళీ బ్రిడ్జి పనులు నడుస్తున్నాయి కానీ సంబంధించిన హెచ్చరిక బోర్డు లేకపోవడం బాధాకరం అలాగే బ్రిడ్జి వర్క్ నడుస్తున్నప్పుడు కనీసం వాహనాలు పోవడానికి సరైన తాత్కాలిక మట్టి రోడ్డు నిర్మాణం చెయ్యలేకనే ఈ ప్రమాదం జరిగిందని వాపోయారు . అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఇప్పటివరకు పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు, అలాగే ప్రమాదాలు జరిగినప్పుడే స్పందించకుండా జరగకుండా కూడా ఎలా నివారించాలో ముందే అధికారులు ఆలోచించి ప్రజలకు కష్టం కలగకుండా పనులు చేయాలని సూచించారు కావున ఇప్పటికైనా అధికారులు మరియు కాంట్రాక్టర్ మట్టి రోడ్డు నిర్మాణం చేయించి,బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలని అధికారులను కోరుతున్నారు.

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల పట్టణ కేంద్రంలోని చిన్నకొండూరు రోడ్డు
కొండలక్ష్మణ్ బాపూజి స్థూపం ఎదురుగా
భారతదేశ 6వ ప్రధాన మంత్రి భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.
ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డిరాజు పాల్గొన్నారు.తదనంతరం రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చేసిన సేవలు గుర్తు చేసుకొని ఆయన ఆశయాలను సాధిస్తామని అన్నారు.ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమం
చైర్మన్ గారి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో చౌటుప్పల మండల్ ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్ ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి,టౌన్ అధ్యక్షుడు సుర్వి నర్సింహా గౌడ్,ఉబ్బువెంకటయ్య, మొగుదాల రమేష్ కౌన్సిలర్ బాబాషరీఫ్,బొడిగెబాలకృష్ణ, సందగళ్ళసతీష్, చెరుకు లింగస్వామి,రామాలయ గుడి చైర్మన్ బొబ్బిళ్ళమురళీ,బొంగు జంగయ్య,ఆవులయేసు, ఉడుగు రమేష్,వర్కాల రవి, గోషిక వినయ్ తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

పంటల నష్టాన్ని అంచనా వేసి తక్షణమే రైతులను ఆదుకోండి

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తో

బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి

ప్రజా గొంతుక.న్యూస్ :

మంచిర్యాల జిల్లా.బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి మంగళవారం సచివాలయంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కుని మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనుల గురించి అలాగే ఇటీవల కురిసి నా అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని పంట నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం అందజేయాలని కోరినారు దానికి డిప్యూటీ సీఎం సానుకూలంగా స్పందిస్తూ మాట్లాడుతూ
చివరి గింజ వరకు ధాన్యాన్ని మద్దతు ధర ఇచ్చి ప్రభుత్వమే కొంటుంది అని తడిసి, మొలకలెత్తిన ధాన్యాన్ని కూడా కొంటాం 500 బోనస్ సన్న బియ్యంతో మొదలు పెట్టాం మిగతావాటికి కూడా ఇస్తాం మీడియాలో ప్రతిపక్షాల తప్పుడు మాటలు ఎప్పటికప్పుడు తిప్పి కొట్టి రైతులకి అండగా ప్రభుత్వం ఉంటుందని అని పేర్కొన్నారు.

తెలంగాణలో జనగణ చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలి.

బీసీ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు వద్దేపల్లి మనోహర్.

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా మంగళవారం బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో జైపూర్ చెన్నూర్ మండలాల ఎమ్మార్వో లోకి.బీసీ బీసీ ఐక్యవేదిక నాయకులు పలు.సమస్యల పైన వినతి పత్రం అందజేసినారు అనంతరం బీసీ ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ వడ్డపల్లి మనోహర్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో బీసీ ప్రజలకు బీసీ డిక్లరేషన్ పేరిట తెలంగాణ రాష్ట్రంలోని బీసీ ప్రజలకు కుల గణన చేసి ,స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని పేర్కొనడం జరిగింది. దానిలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి కులగణన చేస్తామని ప్రకటించినరు. దాన్ని మేము స్వాగతిస్తున్నాం. అయితే కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలకు ఏర్పాట్లు చేస్తున్నారు బీసీ ఐక్యవేదిక తరపున ప్రభుత్వానికి మేము చేసే డిమాండ్ ఈ రాష్ట్రంలో కులగనన చేసిన తర్వాత బీసీలకు స్థానిక సంస్థలలో ఎన్నికలలో రావాల్సిన వాటా నిర్ణయించిన తర్వాత ఎన్నికలు నిర్వహించాలి.స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నా కూడా బీసీలను రాజకీయంగా ఎదగకుండా చేయడంలో పాలక పార్టీలు నిమగ్నమై ఉన్నాయి.. మండల్ కమిషన్ రిపోర్ట్ ప్రకారం 27% రిజర్వేషన్లను స్థానికంగా అమలు చేస్తున్న ఇప్పుడు ఈడబ్ల్యూఎస్.పేరిట10% అగ్ర కులాలు ఉన్న పేద ప్రజలకు పంచడం వలన బీసీల యొక్క 27 శాతాన్ని గత ప్రభుత్వము 17 శాతానికి కుదించడం జరిగింది దానికి వ్యతిరేకంగానే పోరాటం చేసిన పట్టించుకునే నాధుడే లేకుండా పోయింది , ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరుకుంటున్నాం . బీసీలను రాజకీయంగా ఎదగడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సహకరించాల్సిందిగా కోరుకుంటున్నాం

తెలంగాణ రాష్ట్రంలో మొత్తం గ్రామపంచాయతీలు 12751 ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ చెప్పినట్లు 42 శాతం కేటాయించినట్టయితే బీసీ ప్రజలకు 5355 జనాభా దామాషా ప్రకారం రావాల్సిన ఉన్నది. వాళ్ళు ప్రకటించిన దాని ప్రకారం 2345 సీట్లు మాత్రమే రావడం జరుగుతుంది బీసీ లు రాజకీయంగా ఎదగడానికి అవకాశం లేకుండా పోతుంది. బీహార్ రాష్ట్ర ప్రభుత్వం ఆ రాష్ట్రంలో కులగనన చేసి జనాభా లెక్కల ప్రకారం అక్కడ రిజర్వేషన్లను చేసి 75% కల్పించినారు మన రాష్ట్రంలో కూడా .సీఎం రేవంత్ రెడ్డి బీసీల పక్షపాతిగా వ్యవహరించి బీహార్ తరహాలోనే ఇక్కడ కూడా బీసీ కు న్యాయం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి నీరెటి రాజన్న, బీసీ ఐక్యవేదిక జైపూర్ మండల బాధ్యులు వేముల మల్లేష్, చెన్నూరు బాధ్యులు గుండేటి మధు, జైపూరు మండల బీసీ నాయకులు ఆవిడపు గణేష్ , ఇప్పలపల్లి బాపు, మార్త మారుతి, చెన్నూరు మండల బీసీ నాయకులు అక్కల రాజన్న జిల్లా ఉపాధ్యక్షులు చలమల్ల అంజయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి చింద%శీ% వెంకటేష్, కళ్యాణ%శీ% శ్రీనివాస్, కళ్యాణం చందు, గణముక్కల నారాయణ చారి, సుంకరి శ్రీనివాస్, సారంపల్లి తిరుపతి, కళ్యాణం సతీష్, బొద్దుల శంకర్ ఆర్ఎంపీ డాక్టర్, బొంగుని జగన్ గౌడ్ కాసు బీరయ్య, పెద్దల శ్రీకాంత్ కళ్యాణం రాజేష్, చిన్న పెల్లి సాయి కుమార్, ఆడిచెర్ల రాజన్న, బండి నరసయ్య ఇప్పలపల్లి దేవయ్య, ఇప్పలపల్లి రాజు, దూడం లక్ష్మయ్య, నేనురి తిరుపతి , పెండ్యాల సురేందర్, సారం పెల్లి తిరుపతి, కట్కూరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు

అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం

న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చాలి.

బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సెవెళ్ళ మహేందర్

ప్రజా గొంతుక /మే 21(రంగా రెడ్డి జిల్లా బ్యూరో

అక్రమ అరెస్టులు అప్రజాస్వామికమని బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సెవెళ్ళ మహేందర్ అన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న రెండు లక్షల ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం శాంతియుత పోరాటం తల పెట్టిన బీజేవైఎం కార్యకర్తలను అరెస్టు చేయడం అన్యాయం అన్నారు. 2 లక్షల ఉద్యోగుల భర్తీ మరియు మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటన కొరకై అమరవీరుల స్తూపం దగ్గర శాంతియుతంగా నిరసన తెలిపిన కార్యకర్తలను పోలీసులు అక్రమా అరెస్ట్ చేయడానికి ఖండించారు.బీజేవైఎం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వంనికి వ్యతిరేకంగా గన్ పార్క అమరవీరుల స్థూపం వద్ద నిరసన దీక్ష చేపట్టారు. నిరుద్యోగుల పక్షాన పోరాడుతూ అమరుల స్థూపానికి నివాళు అర్పించడానికి వెళ్తున్న నాయకులని రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని అక్రమా అరెస్టులను చేస్తుందని ఆరోపించారు . గతంలో రేవంత్ రెడ్డి యూత్ డిక్లరేషన్ ప్రకటించి ఇంతవరకు ఆ హామీని నెరవేర్చకుండా తెలంగాణ నిరుద్యోగ యువతను సమాజాన్ని మోసం చేస్తున్నరు. తెలంగాణ ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటె వెంటనే యూత్ డిక్లరేషన్ మరియు మెగా డీఎస్సీ ని ప్రకటించాలని బీజేవైఎం డిమాండ్ చేశారు. లేని పక్షంలో జూన్ నెల మాసంలో రాష్ట్రవ్యాప్త రేవంతరెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.తెలంగాణాలో బి ఆర్ఎస్ పార్టీ కి పట్టిన గతే కాంగ్రెస్ పార్టీకి పట్టిస్తాం అన్ని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఈ డిమాండ్లను నెరవేర్చాలని బీజేవైఎం పోరాటం.

ఎన్నికలలో విడుదల చేసిన జాబ్ కేలండర్లు వెంటనే విడుదల చేసి ఉద్యోగులను భర్తీ చేయాలి,రాష్ట్రంలో మెగా డీఎస్సీ వేసి తద్వారా 50,000 ఉద్యోగాల భర్తీ చేయాలి ఇందులో గురుకుల పాఠశాలలో కస్తూర్బాలలో, మోడల్ స్కూల్స్ ప్రభుత్వ పాఠశాలలో , స్టేట్ యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ప్రొఫెసర్ టీచింగ్ నాన్ టీచింగ్ ఉద్యోగాల భర్తీ ఇమీడియట్లీ చేయాలి,గత రెండు సంవత్సరాల పెండింగ్ రియంబర్స్మెంట్ బకాయిలను 528 కోట్లను వెంటనే విడుదల చేయాలి,కేవలం సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ కాకుండా అన్ని రకాల వడ్లకి బోనస్ ని విడుదల చేయాలి,నియామకాలు ఎజెండాగా సాగిన పోరాటంలో గద్దనెక్కిన కాంగ్రెస్ నేడు నిరుద్యోగులను మరిచిపోయింది,అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ బీజేవైఎం నిరసన తెలుపుతూ ఉంటే అక్రమంగా అరెస్టు చేసిన పోలీసులు 127మందిని అరెస్ట్ చేసి 7 పోలీస్ పోలీస్ స్టేషనుకు తరలించడం జరిగిందని ఈ జీవయం నాయకులు మేకల ఆనంద్ ముదిరాజ్ ఈ సందర్భంగా తెలిపారు.

ఉపాధి హామీ పథకం ప్రారంభించేదిన్నడు.?

నియోజకవర్గ వ్యాప్తంగా 60 శాతం పూర్తయిన...
వెలి జర్లలో ఉపాధి హామీ ఊసే లేదు...
ఇంకెన్నాళ్లకు ప్రారంభిస్తారని గ్రామస్తుల ఆగ్రహం

ప్రజా గొంతుక/షాద్ నగర్ ప్రతినిధి:-


మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం
100
వెలిజర్లలో ప్రారంభం కానీ ఉపాధి హామీ
పథకం..?

గ్రామీణ ప్రాంతాల్లో వలసలను నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం గత 20 ఏళ్ల కింద జాతీయ ఉపాధి హామీ పథకం తీసుకువచ్చింది. మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద గ్రామంలోని కూలీలకు స్థానికంగానే పని దొరుకుతోందని ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కానీ నేటికీ ఫరూఖ్ నగర్ మండలం వెలి జర్ల గ్రామంలో 2024 సంవత్సరంలో ఒక్కరోజు కూడా జాతీయ ఉపాధి హామీ పథకం పనులు మొదలుపెట్టలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.షాద్ నగర్ నియోజకవర్గం వ్యాప్తంగా 60% ఉపాధి హామీ పథకం పూర్తయిన నేటికి ఫరూఖ్ నగర్ మండలం వెలి జర్ల గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం ప్రారంభం కాలేదు. దీంతో స్థానిక ప్రజలు ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగపర్చుకోవడానికి ఆసక్తి చూపుతున్న అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారని మండిపడుతున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్క కుటుంబానికి వంద రోజుల పని దినాలను కల్పిస్తుంది. కానీ ఇక్కడ పూర్తిగా భిన్నంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామ పాలకవర్గ సభ్యులు అవలంబిస్తున్న తీరుపై ఎందుకు పనులు ప్రారంభించడం లేదని అధికారులను నిలదీస్తున్న కొత్త సాకులు చెప్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి జాతీయ ఉపాధి హామీ పథకం వంద రోజులు ప్రతి కుటుంబానికి సకాలంలో అందే విధంగా ఉన్నత అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు..

పద్మశాలి సేవాసంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం పాతచర్ల నివాసి, మనందరికీ బాగా తెలిసిన కీర్తిశేషులు గుదే బెన్నయ్య కోడలైన గుదే శాంతమ్మ గుదే హరినాథ్. వయస్సు 65 కు పక్షవాతం సోకి మంచం పాలైంది.కూలీ నాలీ చేసుకుంటూ, మనవడు మనవరాలిని కొడుకు మరియు కోడలు మరణించారు సాకుతున్న తరుణంలో ఈ రోగం చోటు చేసుకోవడంతో,చాలా కష్టాలు పడుతున్న పరిస్థితి. ఈ తరుణంలో సాయం చేసే వారికోసం ఎదురు చూస్తున్నారు. పెన్షన్ డబ్బులు తప్ప, వేరే ఏ ఆదాయం లేని వీరికి సహాయం చేయాలని పద్మశాలి సేవాసంఘం వారు ఆలోచన చేసి. ఫండ్ రైజింగ్ పోస్టు ద్వారా పలువురి దాతల నుంచి సేకరించిన 50,000/- రూపాయలను శేశెట్టి సాంభ శివరావు మరియు చింతా సత్యనారాయణ ల చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది.లయన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ.ఈ సొమ్ముతో వారి ఆరోగ్యం కుదుట పడి ఆర్థికంగా కూడా స్థిర పడాలనీ, అదే విధంగా సహాయం అందించిన దాతలందరికీ ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో చింతా నాగుబాబు,దొడ్డి సూరిబాబు,బండారు భరణి,పోలూరి శ్రీను, ఇర్సవడ్ల రాము,ఇర్సవడ్ల నవీన్, ధనుకొండ చిన్నారి,శిరిపురపు రాఘవులు,బత్తుల శ్రీనివాసరావు, గుదే సాయి తదితరులు పాల్గొన్నారు.

పలు సమస్యలపై జిల్లా కలెక్టర్ ను కలిసిన గంధం వంశీ

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు


BAHUJAN SAMAJ PARTY

మధిర నియోజకవర్గం బోనకల్ మండలం గార్లపాడు గ్రామంలో ప్రాథమిక పాఠశాల పునః ప్రారంభం మరియు ఆర్టీసీ బస్సు సౌకర్యం కొరకు కలెక్టర్కు బహుజన్ సమాజ్ పార్టీ వినతి పత్రంఅందించిన

బహుజన సమాజ్ పార్టీ మధిర నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గంధం వంశీ ఖమ్మం జిల్లా కలెక్టర్ కు ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందచేయడం జరిగింది.ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ మధిర ప్రధాన కార్యదర్శి గంధం వంశీ మాట్లాడుతూ బోనకల్ మండలం గార్లపాడు గ్రామంలో ఇంతకుముందు 4నాలుగు సంవత్సరాల క్రితం వరకు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉండేది. పిల్లలు తక్కువగా ఉన్నారని కారణంతో పాఠశాలను తొలగించారు. ఇక్కడ నుండి గోవిందాపురం గ్రామానికి విద్యార్థులు వెళ్లాల్సి వస్తున్నది. గార్లపాడు గ్రామం నుండి గోవిందపురానికి 4నాలుగు కిలోమీటర్లు ఉంటుంది. అంత దూరం విద్యార్థులు నడుచుకుంటూ పోతున్నారు. ఇది చాలా ఇబ్బందికరంగా ఉన్నది.4 కిలోమీటర్లు నడిచి వెళ్లలేక పిల్లల పాఠశాలకు వెళ్ళడం. ఆర్థిక స్థోమత ఉన్నవాళ్లు ప్రవేట్ పాఠశాలలకు వెళుతున్నారు. ఆర్థికంగా పేద వర్గాల తల్లిదండ్రులు పిల్లలు పాఠశాలలకు పంపించే పరిస్థితి లేదు. గత సంవత్సర కాలం నుండి ఆర్టీసీ బస్ కూడా రావడం లేదు. మళ్లీ బస్సు సౌకర్యం కలిగించాలని కలెక్టర్ ని కోరారు.

రాబోయే పట్టభద్రుల ఎన్నికల్లో ఆలోచించి ఓటు వేయండి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి // చర్ల //

ఈ నెల 27 న జరిగే ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల ఎన్నికల లో ఉన్నత విద్యావంతుడు నిజాయతీ పరుడు బి.ఆర్.ఎస్ అభ్యర్థి రాకేశ్ రెడ్డి కీ మొదటి ప్రాధన్యత ఓటు వేసి చట్టసభల్లో కి పంపించవల్సిందిగా చర్ల బి.ఆర్.ఎస్ యుత్ నాయకులు కుప్పాల నిరంజన్ పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. నిజాయితీతో కూడిన తెలంగాణ గళం వినిపించాలంటే ఏనుగుల. రాకేశ్ రెడ్డి సాధారణ రైతు కుటుంబం నుండి వచ్చినటువంటి వ్యక్తి బిట్స్ పిలానీలో చదివిన ఉన్నత విద్యావంతుడు, ఆర్థికవేత్త, రచయిత ను ఖచ్చితంగా గెలిపించాలి అని పిలుపునిచ్చారు.

ఆమ్ ఆద్మీ పార్టీలో చేరిక

ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం పైనంపల్లి కి చెందిన వంగూరి సురేష్ బాబు ఆమ్ ఆద్మీ పార్టీలో చేరారు.. ఆమ్ ఆద్మీ పార్టీ సత్తుపల్లి ఇన్చార్జి ఖమ్మం జిల్లా ఆర్గనైజేషన్ సెక్రెటరీ ఎస్ డి ఎల్ రాంబాబు ఆధ్వర్యంలో ఆఫ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు జాతీయ పార్టీగా ఆమ్ ఆద్మీ పార్టీ విధానాలు నచ్చి పార్టీలో చేరినట్లు ఆయన వెల్లడించారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కె షెద్రక్ తదితరులు పాల్గొన్నారు

శిథిలావస్థకు చేరిన తాసిల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన ఎమ్మార్వో రాజ్ మోహన్...

తలమడుగు.
తలమడుగు

ప్రజా గొంతుక అదిలాబాద్ జిల్లా ప్రతినిధి:-

గత నాలుగు సంవత్సరాల నుంచి శిథిలావస్థకు చేరిన తలమడుగు మండల తాసిల్దార్ కార్యాలయం వదిలి మండల కేంద్రంలో గల వసుంధర మండల సమైక్య శ్రీ శక్తి భవనంలో ప్రస్తుతం తాసిల్దార్ కార్యాలయం ఏర్పాటు చేసుకొని రోజులు గడుపుతున్నారు రెండు నెలల కోసం అని తీసుకొని నాలుగు సంవత్సరాలయిన శ్రీ శక్తి భవనం నుంచి తాసిల్దార్ కార్యాలయం వెళ్లిపోకపోవడంతో సోమవారం రోజు మండల సమైక్య మహిళలందరూ కలిసి తాసిల్దార్ కి భవనాన్ని ఖాళీ చేయాలని వినతి పత్రాన్ని అందజేయగా దానికి సానుకూలంగా స్పందించిన మండల తాసిల్దార్ రాజ్ మోహన్ మంగళవారం రోజు శిథిలావస్థకు చేరిన తాసిల్దార్ కార్యాలయాన్ని మరోసారి పరిశీలించి కార్యాల మరమ్మత్తులు చేయించుట కోసము కానీ కొత్త భవనం అయ్యేటట్టు జిల్లా అధికారులకు వివరిస్తామని పేర్కొన్నారు. ఆయన వెంట సీనియర్ అసిస్టెంట్ అజీమ్ తాసిల్దార్ సిబ్బంది ఉన్నారు.

చిన్ననాటి మిత్రుడి కుటుంబానికి చేయూత

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని బంగారుగడ్డకు చెందిన ఎండి చాంద్ పాషా కుటుంబానికి తన పదవ తరగతి బ్యాచ్ స్నేహితుల అండగానిలిచారు గత ఏప్రిల్ నెలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో చాంద్ పాషా చనిపోయాడు ఆయనకు భార్య ముగ్గురు కుమారులు ఉన్నారు నిరుపేద కుటుంబం కావడంతో ఆర్థికంగాఇబ్బందులుఎదుర్కొంటున్నారుఅదేవిధంగా చాంద్ పాషా భార్య బేగం తీవ్రమైన అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది దీంతో చౌటుప్పల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1992,93వ పదవ తరగతి బ్యాచ్ స్నేహితులు తమ వంతు చేయూతనిచ్చారు ఆమెరకు 50 వేలరూపాయల నగదును మంగళవారం చాంద్ పాషా ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకులి అందజేశారు ఈ కార్యక్రమంలో చిన్ననాటి మిత్రులు ముత్యాలహన్మంత రెడ్డి,సుర్వి నరసింహగౌడ్,గజం ఆనంద్,నర్రారామలింగారెడ్డి, ఉడుగువెంకటేశం,ఎండి ఎజాస్ పాషా,సురుకంటిభుజంగారెడ్డి, వీరమల్ల ఓంనారాయణ, చెరుకుమల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

తీన్మార్ మల్లన్న గెలుపు కొరకు వలిగొండ లో ప్రచారం

వలిగొండ మే 21 ప్రజా గొంతుక ప్రతినిధి

ఈ నెల 27వ తేది రోజు జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు వలిగొండ మండల కేంద్రం లో ప్రయివేట్ లెక్చరర్ మరియు పట్టభద్రులను కలిసి కోరడం జరిగింది. నిరుద్యోగుల గొంతుక తీన్మార్ మల్లన్న గతం లో స్వతంత్ర అభ్యర్థి గా పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోవడం జరిగిందని ఈసారి కాంగ్రెస్ పార్టీ మల్లన్న కు అవకాశం కల్పించిందని కావున ప్రతీ ఒక్క పట్టభద్రుడు మల్లన్న కు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ వలిగొండ పట్టణ అధ్యక్షులు కంకల.కిష్టయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు కాసుల వెంకన్న గౌడ్, మహమ్మద్ అతహార్, పట్టభద్రులు నవాజ్ పాషా, నరేష్, బాను ప్రసాద్, విష్ణు ప్రసాద్, జావీద్, శేఖర్, శివ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రెండు రోజులు మద్యం దుకాణాలు బంద్

-కలెక్టర్ హనుమంతు

భువనగిరి మే 21 ప్రజా గొంతుక ప్రతినిధి:

యాదాద్రి భువనగిరి జిల్లాలో రెండు రోజులపాటు మద్యం దుకాణాలు బందు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హనుమంతు తెలిపారు ఈనెల 27న వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్టబద్రుల ఉపఎన్నిక పోలింగ్ సందర్భంగా 25 సాయంత్రం నాలుగు గంటల నుండి 27 సాయంత్రం 4 గంటల వరకు జిల్లాలో అన్ని వైన్ షాపులు బార్లు కల్లు దుకాణాలు కలూ డిపోలు బందు చేయాలని అన్నారు

శ్రీపాద కాలనిలో శ్రీపాద రావు విగ్రహం ఏర్పాటు చేయాలి

- రైతు సంఘం నాయకుడు మూల పురుషోత్తం రెడ్డి వినతి

ప్రజా గొంతుక న్యూస్/మంథని/మే21

శ్రీపాద కాలనీలో శ్రీపాద రావు విగ్రహం పెట్టాలని కోరుతూ రైతు సంఘం నాయకులు మూల పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమాదేవి సురేష్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య తో పాటు కౌన్సిలర్లు గుండా విజయలక్ష్మి పాపారావు, వేముల లక్ష్మీ సమ్మయ్య, కాంగ్రెస్ నాయకుడు బెజ్జంకి దిగంబర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ బీజేపీ నేతలు అడ్డగోలుగా మాట్లాడొద్దు..చివరి గింజ వరకు వడ్లు కొంటం

టీపీసీసీ స్టేట్ సెక్రెటరీ కుంట్ల మంజురెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

బీఆర్ఎస్, బీజేపీ నాయకులపై టీపీసీసీ స్టేట్ సెక్రెటరీ కుంట్ల మంజురెడ్డి ఫైర్ అయ్యారు. స్వార్ధ రాజకీయాల కోసం రైతులను వాడుకుంటున్నారని ఫైర్ అయ్యారు. గత సర్కార్ తడిచిన వడ్లను కొనలేదని విమర్శించారు.తాము తడిచిన ధాన్యాన్ని ఎమ్మెస్పీ రేటుకే కొంటున్నామని తెలిపారు. 15 రోజుల ముందు నుంచి వడ్లు కొనుగోలు ప్రక్రియ ప్రారంభించామని చెప్పారు. మంగళవారం నాడు గాంధీభవన్ లో టీపీసీసీ స్టేట్ సెక్రెటరీ కుంట్ల మంజురెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ బీజేపీ నేతలు అడ్డగోలుగా మాట్లాడొద్దని సూచించారు. చివరి గింజ వరకు వడ్లు కొంటామని వెల్లడించారు. గత సర్కార్ రైతులను పట్టించుకోలేదని విమర్శించారు. సన్న వడ్లకు రూ.500 బోనస్ తో మొదలు పెడతామని చెప్పారు. రైతుల పేరు మీద రాజకీయాలు చేయొద్దని సూచించారు. ధాన్యం కొనుగోలుపై తప్పుడు ప్రచారం మానుకోవాలని టీపీసీసీ స్టేట్ సెక్రెటరీ కుంట్ల మంజురెడ్డి చెప్పారు.

కేటీఆర్ ను కలిసిన పాశం గోపాల్ రెడ్డి...

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు ...

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుర్రంపోడు మండలం పాశం వారి గూడెం గ్రామానికి చెందిన పాశం గోపాల్ రెడ్డి మంగళవారం హాలియాలో కేటీఆర్ ను కలిశారు ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాకేష్ రెడ్డిని గెలిపించేందుకు నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

పోస్టులను భర్తీ చేయకుండా బీజేపీ రిజర్వేషన్లను హిందూ-ముస్లిం సమస్యగా మారుస్తోంది

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుందా మల్లికార్జున్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

దేశంలో ఆర్థికంగా వెనుకబడిన ప్రతి ఒక్కరికి రిజర్వేషన్ ప్రయోజనాలను అందించడానికి కాంగ్రెస్ అనుకూలంగా ఉందని, కానీ బీజేపీ రిజర్వేషన్లను హిందూ-ముస్లిం సమస్యగా మార్చి రెండు వర్గాల మధ్య వివాదాలు సృష్టిస్తుందని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుందా మల్లికార్జున్ అన్నారు.ప్రజలకు రిజర్వేషన్ ప్రయోజనాలను దూరం చేసింది బీజేపీయేనని అయన ఆరోపించారు. కేంద్రంలో 30 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నా కూడా వాటిని భర్తీ చేసేందుకు ప్రయత్నించలేదు. వాటిని భర్తీ చేసినట్లయితే ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ అభ్యర్థులకు దాదాపు 15 లక్షల ఉద్యోగాలు వచ్చేవి. యూనివర్సిటీల్లో విద్యార్థులకు పాఠాలు చెప్పే ప్రొఫెసర్లను నియమించడం లేదు, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాల అభ్యర్థులను కాకుండా బీజేపీ, ఆర్ఎస్ఎస్ శిక్షణ పొందిన వ్యక్తులకు ప్రయోజనాలను అందిస్తుందని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుందా మల్లికార్జున్ ఆరోపించారు. ఉద్యోగాల భర్తీ గురించి ఆలోచన చేయకుండా బీజేపీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ, మాయమాటలు చెబుతుందని అయన అన్నారు. కాంగ్రెస్ నుంచి కొంతమంది నాయకులు బీజేపీలో చేరడం మాట్లాడిన ఆయన, పార్టీని వీడిన వారు పార్టీ సిద్ధాంతంలో పాతుకుపోలేదని అన్నారు. వారు రాహుల్ గాంధీతో తిరుగుతారు. వారికి మంత్రి పదవులు వచ్చేలా చూశారు, వారికి రాజకీయ గుర్తింపును కల్పించడంలో సహాయం చేశారు. ఇప్పుడు వారికి అకస్మాత్తుగా, రామ మందిరం గుర్తుకు వచ్చిందా? అని విమర్శించారు. కాంగ్రెస్‌లో తాము ఎదగడం లేదని పార్టీని వీడిన వారి వ్యాఖ్యలపై స్పందించిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుందా మల్లికార్జున్, మా పార్టీలో ప్రాముఖ్యత లేదని, వారు బీజేపీలో చేరుతున్నారు, మరి అక్కడ వారికి ప్రాముఖ్యత లభించిందా? వారు దానిని అక్కడ పొందుతున్నారా? భయపడి పార్టీ మారిన వారికి గుర్తింపు ఉంటుందా? అని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మంచి ఫలితాలు వస్తాయని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుందా మల్లికార్జున్ తెలిపారు.

ఏనుగుల రాకేష్ రెడ్డి నీ గెలిపించండి

రాజన్న సిరిసిల్ల బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య

ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

బచ్చన్నపేట మండల కేంద్రంలో

రాజన్న సిరిసిల్ల బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులను కలిసి పలు విషయాలపై చర్చించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆనాటి కెసిఆర్ సంక్షేమ పాలన ,పథకాల గురించి ప్రజలకు వివరించాలని అన్నారు. ప్రశ్నించే గొంతుక ఏనుగుల రాకేష్ రెడ్డి ని గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, మండల అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి, పి ఎస్ సి చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్ ,వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి, రైతుబంధు సమితి మండల మాజీ అధ్యక్షుడు చల్ల శ్రీనివాసరెడ్డి, ఈదులకంటి ప్రతాప్ రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ షబ్బీర్, ఎంపీటీసీ వేణు, యూత్ అధ్యక్షుడు వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి ,హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్సీ ఎన్నికలకు రాజకీయ పార్టీలు సహక రించాలి :: ములుగు జిల్లా ఎన్నికల అధికారిని,కలెక్టర్ ఇలా త్రిపాఠి.

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కే అనిల్ కుమార్.

ములుగు మే 21 : ఈ నెల 27 తేదీన జరిగే ఎమ్మెల్సీ ఎన్నిక లకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారిని, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.

మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులతో జిల్లా ఎన్నికల అధికారిని, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సమావేశాన్ని నిర్వ హించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారిని మాట్లాడుతూ వరంగల్ -ఖమ్మం-నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు మే27వ తేదీ ఉదయం 8 నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, జూన్ 5వ తేదీన కౌంటింగ్ ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. పట్టభద్రుల ఉపఎన్నికలో 52 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు తెలిపారు.

సాధారణ ఎన్నికల మాదిరి మాక్ పోలింగ్ ఉండదని, పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో పోలింగ్ బాక్స్ ఓపెన్ చేసి చూపడం జరుగుతుందని, బాక్స్ మొత్తం ఖాళీగా ఉండాలని తెలిపారు. ఆ సమయంలో విడియో గ్రఫి చేసి తదుపరి పోలింగ్ బాక్సుని క్లోజ్ చేసి సీల్ వేయాలని, తర్వాత పోలింగ్ ను ప్రారంభించాలని అన్నారు. జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రాజకీయ పార్టీలు కులం మతం ప్రాంతంపై విద్వేషాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం నిషేధమని ఓటర్లను ప్రలోభాలకు బెదిరింపులకు గురి చేయడం తప్పుడు ప్రచారాలు చేసే వారిపై కఠిన శిక్షలు విధించడం జరుగు తుందని తెలిపారు.

జిల్లా పరిధిలో 17 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 10,299 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారని ఇందులో పురుష ఓటర్లు 3,712 మంది ఉండగా, మహిళా ఓటర్లు 3712 మంది తమ ఓటు హక్కును వినియోగించు కోనున్నారని తెలిపారు.

పట్టభద్రుల ఉప ఎన్నికలకు విధులు కేటాయించిన సిబ్బందికి ఓటు హక్కు వినియోగానికి ఫారం 12 ద్వారా పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో ఈ నెల 22వ తేదీన ఓటు హక్కు వినియోగించు కోవాలని తెలిపారు. 22వ తేదీన ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగానికి సమయం కేటాయించామని ఆమె అన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో పోలింగ్ మెటీరియల్ పంపిణీ, రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 26వ తేదీన మెటీరియల్ ఇవ్వడం జరుగుతుందని, అదే రోజు పోలింగ్ కేంద్రాలకు చేరుకుని మరుసటి రోజు పోలింగ్ ప్రక్రియకు ఏర్పాట్లు చేయ నున్నట్లు తెలిపారు. వయోవృద్ధులు, దివ్యాంగుల

సహాయార్థం పోలింగ్ కేంద్రాల్లో వీల్ చైర్లు అందుబాటులో ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశం లో ఆర్డీఓ కే. సత్యా పాల్ రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల సెక్షన్ సూపర్ ఇండెంట్, డి టి, తదితరులు పాల్గొన్నారు.

పవర్ లిఫ్టింగ్ లో సత్తా చాటిన కోరుట్ల కుర్రాళ్ళు

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

హైదరాబాద్ కోటి హనుమాన్ వ్యాయమశాలలో జరిగిన రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ కంపిటేషన్ లో కోరుట్ల పట్టణానికి చెందిన కళ్లేద రోహిత్ కి రాష్ట్ర స్థాయిలో బెంచ్ ప్రెస్, డెడ్లిఫ్ట్, ఓవర్ అల్ పవర్ లిఫ్టింగ్ లో మూడు బంగారు పతకలు మరియు ఠాకూర్ పృథ్వీ సింగ్ కి బెంచీప్రెస్ లో బంగారు పతకం ఓవర్ అల్ పవర్ లిఫ్టింగ్ లో వెండి పతకలు సాధించారు. వారి ప్రతిభకు కోరుట్ల పట్టణంలోని పలువురు ప్రశంసించారు.

రాజీవ్ గాంధీకి ఘనంగా నివాళులు

డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి

కుల్కచర్ల,ప్రజాగొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో మాజీ ప్రధాని,స్వర్గీయ రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి,సొసైటీ చైర్మన్ కనకం మొగలయ్య,జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కుమ్మరి స్వామి,మండల పార్టీ కార్యదర్శి గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో సాంకేతిక విప్లవానికి ముందు చూపుతో నాంది పలికింది స్వర్గీయ రాజీవ్ గాంధీ మాత్రమేనని అన్నారు.అంతే కాకుండా అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారతదేశాన్ని నిలిపిన ఘనత కూడా రాజీవ్ గాంధీదేనని గుర్తు చేసారు.ముఖ్యంగా భారతదేశానికి ఒక దిక్సూచిగా నేడు గాంధీ కుటుంబ సంభ్యులు నిలిచారని కొనియాడారు.ఐటీ రంగాన్ని దేశానికి పరిచయం చేసి విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందని అన్నారు. ప్రపంచంలో ఎక్కడో పుట్టిన కంప్యూటర్ రంగాన్ని దేశానికి పరిచయం చేసి ఎంతో మంది నిరుద్యోగులు,విద్యార్థులు సాంకేతిక విద్యను నేర్చుకునేలా చేసింది కూడా రాజీవ్ గాంధీ నేనని చెప్పుకొచ్చారు.దేశ యువతను సాంకేతిక రంగం వైపు మళ్ళించమే కాకుండా ప్రపంచ దేశాల ప్రముఖ కంపెనీలకు భారతీయులనే సీఈవోలుగా ప్రాతినిధ్యం వహించే స్తాయికి దేశాన్ని ముందకు నడిపించారని అన్నారు.ఈ కార్య క్రమంలో మాజీ ఎంపీపీ అంజయ్య గౌడ్,మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య, మైనారిటీ అధ్యక్షులు జలీల్,మాజీ వార్డు సభ్యులు మోత్కూర్ వెంకటేష్,మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొమ్ము శ్రీనివాస్,కొడుదుటి భాను,లింగంగారి రాములు,అజ్మీర్,చెన్నయ్య, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలి :: ములుగు జిల్లా అదనపు కలెక్టర్ పి.శ్రీజ

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కే అనిల్ కుమార్.

ములుగు మే 21:అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, త్వరిత గతిన పూర్తిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ అన్నారు.మంగళవారం కన్నాయిగూడెం మండలం లోని సింగారం, ఏటూరు,కంతనపల్లి గ్రామాలలోని పాఠశాలలలో జరుగుతున్నా అభివృద్ది పనులను అదనపు కలెక్టర్ పి.శ్రీజ క్షేత్రస్థాయి లో పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ తరగతి గదుల్లోని లైట్ లు, ఫ్యాన్ ల నిర్వహణను పర్యవేక్షించారు. మరుగు దొడ్లను పరిశీలించి, వాటిపై రూఫ్ ను, తలుపుల మరమ్మ తులను సరైన విధంగా అమర్చాలని సిబ్బందిని ఆదేశించారు.వచ్చే విద్యా సంవత్సరం లో పాఠశాలకు వచ్చే విద్యార్థులకు పాఠశాల వాతావరణం ఒక నూతన అనుభూతిని కలిగించే విధంగా పాఠశాల పరిసరాలను ఉంచాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంగపేట మండల ప్రత్యేక అధికారి ఎపిడి వెంకటనారాయణ , ఎంపీడీవో, ఎం ఈ వో రాజేష్, పంచాయతీరాజ్ ఏ ఈ , ఎంపీవో ,ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వ హించాలి -

ఎమ్మెల్సీ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ఆర్డిఓ సత్యాపాల్ రెడ్డి.

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా /ప్రతినిధి: కే అనిల్ కుమార్.

ములుగు మే 21:ఈ నెల 27వ తేదీన జరగనున్న వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ ను సమర్ధవంతంగా నిర్వహించా లని ఎమ్మెల్సీ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ఆర్డిఓ సత్యాపాల్ రెడ్డి అన్నారు.

మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎమ్మెల్సీ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ఆర్డిఓ సత్యాపాల్ రెడ్డి వరంగల్-ఖమ్మం-నల్గొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నిర్వహణ, పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ విధానంపై పీఓలు, ఏపీఓలకు, ఓ పి ఓ లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలు పి వోలు , ఏపీవోలు, ఓ పి ఓ ల పాత్ర కీలకంగా ఉంటుందని ఎన్నికల సంఘం విధివిధానా లపై అందరికీ అవగాహన ఉండాలని తెలిపారు. పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని, ఓటర్లు బ్యాలెట్ బాక్స్ లలో బ్యాలెట్ పేపర్ తో ఓటు వేస్తున్నందున నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల నియమనిబంధనలను పాటించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్ కుమార్, ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్, సూపర్ ఇండెంట్ శివకుమార్, ఎలక్షన్ డి. టి లు విజయ్, అనిస్ ఫాతిమా, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మోటార్ సైకిళ్ళ దొంగలు అరెస్ట్

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

మోటార్ సైకిళ్లను దొంగతనం చేసిన నలుగురు వ్యక్తులను దుమ్ముగూడెం పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. మంగళవారం ఉదయం 7 గంటల సమయంలో నరసాపురం గ్రామ శివారులో ఎస్సై గణేష్ వారి సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహించగా, ముగ్గురు వ్యక్తులు రెండు మోటార్ సైకిళ్ళ పై అనుమానాస్పదంగా కనబడడంతో వారిని పట్టుకుని విచారించగా, వారి దగ్గర ఉన్నవి దొంగతనం చేసిన వాహనాలు అని వారు ఒప్పుకున్నారు. అంతకుముందు దొంగిలించిన వాహనాలను మండల పరిధిలోని సుజ్ఞానపురం గ్రామానికి చెందిన భూక్య సోములు కి అమ్మగా మొత్తంగా ఆరు మోటర్ సైకిళ్లను స్వాధీనం చేసుకొని, మల్లా రవీందర్(20) అశోక్ నగర్ కాలనీ, భద్రాచలం. బూరం అనిల్ కుమార్(23) గొమ్మూరు, బూర్గంపాడు. దుల్ల శ్రీనివాసరావు(28) అశోక్ నగర్ కాలనీ, భద్రాచలం. భూక్య సోమ్లా(45) సుజ్ఞానపురం, దుమ్ముగూడెం. అనే నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కి పంపించారు.

ఎక్లాన్ ఖాన్ పేట లో శ్రీదేవి భూదేవి

వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంహాజరైన ఎమ్మెల్సీ అభ్యర్థి నాగర్ కుంట నవీన్ రెడ్డి

షాద్ నగర్ నియోజకవర్గం వార్తలు

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని కేశంపేట్ మండలం ఎక్లాన్ ఖాన్ పేట గ్రామంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సమక్షంలో జరుగుతున్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో ఎమ్మెల్సీ అభ్యర్థి నాగర్కుంట నవీన్ రెడ్డి పాల్గొన్నారు. మంగళవారం జరిగిన శ్రీదేవి భూదేవి సహిత వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో ఆయన పాల్గొని స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్,జెడ్పిటిసి ఎమ్మెస్ శ్రీలత సత్యనారాయణ,మాజీ సర్పంచ్ కుమార్,మాజీ మండల అధ్యక్షుడు పెంట నోళ్ళ యాదగిరి,యువ నాయకుడు శివ చారి,జంగయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

అన్ని రకాలకు ధాన్యానికి బోనస్ 500 ఇవ్వాల్సిందే...

ప్రజా గొంతుక ఓదెల :

ప్రభుత్వ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న రైతు లోకం.

ఎన్నికలకు ముందు ధాన్యానికి ప్రతి క్వింటాలకు 500 రూపాయల బోనస్ ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిన తర్వాత ఈరోజు మాట మార్చడం జరిగింది. సన్న రకాలకు మాత్రమే 500 చెల్లిస్తామని నిన్నటి రాష్ట్ర క్యాబినెట్ చేసిన తీర్మానాన్ని గూడెం గ్రామ బిఆర్ఎస్ శాఖ తీవ్రంగా ఖండిస్తున్నారు. అప్పటి వాగ్దానంలో సన్న రకాలు దొడ్డు రకాలు అని ప్రస్తావించకుండా వరిని పండించండి ఎంత ధాన్యమైనా కొంటాం ప్రతి క్వింటాలకు 500 రూపాయలు బోనస్ను ఇస్తాను 6 గ్యారంటీల కార్డు పై సంతకం చేసిన రేవంత్ రెడ్డి ఈరోజు సన్న రకాలు దొడ్డు రకాలు అని తేడాలు మాట్లాడి, కేవలం సన్న రకాలకు మాత్రమే 500 చెల్లిస్తాం అనడం రైతు లోకాన్ని మోసం చేయడమే అవుతుంది. ఓడను ఎక్కేదాకా ఓడమల్లయ్య.ఓడ నెక్కాక బోడి మల్లయ్య అన్న చందంగా ఉంది ఈ కాంగ్రెస్ ప్రభుత్వ తీరు అని ధాన్యం ఏదైనా తేడాలు చూపకుండా 500 రూపాయల బోనస్ ను చెల్లించాలని గూడెం గ్రామ రైతుల తరఫున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము అని తెలిపారు ఈ కార్యక్రమంలో గూడెం బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఉష్క మల్ల చంద్రమౌళి, రైతు బంధు సమితి గ్రామ శాఖ కన్వీనర్ రేగుల సంపత్, తిప్పారపు మహేష్, రాజేందర్, సాగర్, కళ్యాణ్ రాజు, చిట్ల గణేష్, చింత నిప్పుల స్వామి, ఆషాడపు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ లుక్ వచ్చేలా టాస్క్ భవనం ఆధునీకరణ...

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

- దివ్యాంగుల కొరకు టాస్క్ భవనం వద్ద ప్రత్యేక వసతులు కల్పన

ప్రజా గొంతుక పెద్దపల్లి :

కార్పొరేట్ లుక్ వచ్చేలా సకల సౌకర్యాలతో టాస్క్ భవనం ఆధునీకరణకు ప్రతిపాదనలను రివైజ్ చేసి సమర్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను సూచించారుమంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణం లోని టాస్క్ భవనాన్ని పరిశీలించి టాస్క్ భవనం ఆధునీకరణ ప్రతిపాదనలపై అధికారులకు పలు సూచనలు చేశారుపెద్దపల్లి టాస్క్ భవన ప్రతిపాదనలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివ్యాంగులకు కల్పించాల్సిన సౌకర్యాలు, గ్లాస్ డోర్, ఇతర ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,, కార్పొరేట్ లుక్ వచ్చే విధంగా సకల సౌకర్యాలతో టాస్క్ భవనం ఆధునీకరణ జరగాలని, ఎంట్రెన్స్ లో టాస్క్ చిహ్నంతో కూడిన గ్లాస్ డోర్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారుటాస్క్ భవనం వద్ద దివ్యాంగుల కోసం అవసరమైన సదుపాయాలు కల్పించాలని, దివ్యాంగులకు ప్రత్యేక టాయిలెట్ లు, ర్యాంపు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. విద్యుత్ సరఫరాకు సంబంధించి మంచి నాణ్యతతో కూడిన ఎలక్ట్రిక్ ప్యానెల్ బోర్డులను వినియోగించాలని, ఫ్లోరింగ్ లుక్ వచ్చే విధంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు

టాస్క్ భవనంలో కిటికిల వద్ద గ్లాసెస్, ఏ.సి, ఫ్యాన్ లు, లైట్ లు, దోమల మెష్ ఏర్పాటు చేయాలని, టాస్క్ భవనం ప్రాంగణాన్ని నిర్దేశించుకొని కాంపౌండ్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. కాంపౌండ్ ఫెన్సింగ్ లోపల టాస్క్ భవన ప్రాంగణంలో గార్డెనింగ్, టాయిలెట్ లు ఏర్పాట్లు చేయాలనీ, బయట ఉడెన్ టేబుల్స్ ఏర్పాటు చేయాలని, ఉడెన్ టేబుల్స్ శిక్షణా తరగతుల నిర్వహణకు ఉపయోగపడే విధంగా ఉండాలని కలెక్టర్ తెలిపారుటాస్క్ ప్రాంగణంలో ఉన్న చెట్లను తొలగించకుండా వాటిని వినియోగిస్తూ టాస్క్ భవనాన్ని ఆధునికరించే విధంగా, కొత్త డోర్లు ఏర్పాటు, దివ్యాంగుల కోసం అవసరమైన సదుపాయాలు కల్పించే విధంగా ప్రతిపాదనలు రివైజ్ చేసి సమర్పించాలని కలెక్టర్ సూచించారు జిల్లా కలెక్టర్ వెంట ఉమ్మడి కరీంనగర్ జిల్లా టాస్క్ మేనేజర్ గంగా ప్రసాద్, పి.ఆర్. - డి. ఈ. శంకరయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక కాంగ్రెస్ పార్టీ

తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం

రైతులను నమ్మించి తడి గుడ్డ తో గొంతు కోసిన కాంగ్రెస్ సర్కారు - డాక్టర్.రాజా రమేష్

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా మంగళవారం.చెన్నూర్ మాజీ ఎం.ఎల్.ఏ బాల్కసుమన్ ఆదేశాల మేరకు రైతుల పక్షాన నిలబడి కాంగ్రెస్ సర్కార్ కి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించినారు రైతు ద్రోహి రైతులని వంచించిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహన%శీ% చేసిన చెన్నూర్ నియోజక వర్గ నాయకులు అనంతరం డాక్టర్ రాజా రమేష్ బాబు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు మరియు కొద్ది రోజుల క్రితం కూడా ప్రతి రైతు పండించిన వడ్లకు ప్రతి క్వింటాకు 500 చొప్పున బోనస్ ఇస్తామని మాయ మాటలు చెప్పి ఓట్లు వేయించుకున్న రేవంత్ రెడ్డి మరి ఈరోజు సన్న వడ్లకు మాత్రమే 500 బోనస్ ఇస్తామని ప్రకటించడం సిగ్గుచేటు. ఈ రేవంత్ రెడ్డి సర్కార్ నిన్న జరిగినటువంటి కేబినెట్ సమావేశంలో మంత్రులు స్పష్టంగా సన్న వడ్లకు మాత్రమే 500 రూపాయల బోనస్ ఇస్తామని ఆమోదం తెలపడం జరిగింది, ఇది చాలా బాధాకరం. మరి రైతులు పండి%శీ%చినటువంటి వడ్లు 90శాతం దొడ్డువడ్లు ఉంటాయని కనీస అవగాహన లేనటువంటి ఈ కాంగ్రెస్ నాయకులు వారికి ఏ విధంగా న్యాయం చేస్తారు ఏదైతే ఈ కాంగ్రెస్ 6 గ్యారేంటీలు 13 హామీలు అన్ని కూడా నామమాత్రంగా ప్రజలని కోసం చేయడానికి ఉన్నాయి తప్ప ఏ ఒక్క హామీని కూడా పూర్తిగా నెరవేర్చిన దాఖలాలు లేవు. చెన్నూర్ నియోజక వర్గంలో ప్రతి రైతు యొక్క వడ్లను కొనేంత వరకి రైతులకి అండగా బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ సుమన్ బీఆర్ఎస్ నాయకులు ఉంటారని రైతుల కోసం ఏ పోరటానికైన సిద్ధం అని రైతులకి న్యాయం జరిగేంత వరకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలి ప్రసక్తే లేదు అని హెచ్చరించారు. . ఈ కార్యక్రమంలో జైపూర్ మండల అధ్యక్షుడు అరవిందరావు, జెడ్పీటీసీ తిరుపతి, ఎంపీటీసీ బడుగు రవి,జైపూర్ సర్పంచ్ రాయలింగు,సోషల్ మీడియా ఇంచార్జీ రాజ శేఖర్,రవి, సాగర్ రెడ్డి,పూర్ణ చందర్, శ్యామ్, నాగరాజు, మల్లేష్ మరియు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా శంషాబాద్ లో రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి

- ఎస్సీ సెల్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జలపల్లి నరేందర్

రాజేంద్ర నగర్ /మే 21(ప్రజా గొంతుక)

మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు , తెలంగాణ రాష్ట్ర ఎస్ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు జలపల్లి నరేందర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,, సాంకేతిక టెక్నాలజీ విప్లవం ద్వారా భారత దేశాన్ని ఐటీ , టెలికాం మరియు అంతరిక్ష పరిశోధన రంగాలలో ప్రపంచంలో భారత దేశాన్ని అగ్రగామిగా నిలిచేందుకు పునాదులు వేసింది రాజీవ్ గాంధీ అని అన్నారు అణగారిన బతుకుల్లో వెలుగులు నింపి ఆఖరి క్షణం వరకు దేశం కోసమే బతికిన మహానేత రాజీవ్ గాంధీ అని కొనియాడారు ఆ మహనీయుడికి ఘనంగా నివాళులు అర్పించార.

తక్షణమే అమలు: ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కే అనిల్ కుమార్.

ములుగు మే 21: టిఎస్ స్థానంలో టిజిగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉత్తర్వులు జారీ చేసినందున, జిల్లాలోని అన్ని శాఖల అధికారులు తక్షణమే అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్ర అబ్రివియేషన్స్ సూచించే 'టీఎస్' స్థానంలో టీజీని వినియో గించేందుకు కేంద్రం అనుమ తిస్తూ గెజిట్ జారీ చేసిన దృష్ట్యా , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉత్తర్వులు వెలుబడ్డాయని అన్నారు.జిల్లాలో ఇకపై అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు, ఏజెన్సీలు, పబ్లిక్ సెక్టార్ యూనిట్లు, ఏజెన్సీలు, స్వయంప్రతిపత్తి గల సంస్థలు, వెబ్సైట్లు, ఆన్లైన్ ప్లాట్ఫారమ్లు ఏదైనా ఇతర అధికారిక కమ్యూనికేషన్లు సైతం తెలంగాణ కోడ్ ను టీఎస్ బదులుగా టీజీని వాడాలని కలెక్టర్ కోరారు.

ఘనంగా రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి సందర్భంగా...

- మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్

ప్రజా గొంతుక ఓదెల :

ఓదెల మండలం కొలనూర్ రైల్వే గేట్ దగ్గర ఆధునిక భారత నిర్మాత, మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కోవతులతో ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు , మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,, సాంకేతిక టెక్నాలజీ విప్లవం ద్వారా భారత దేశాన్ని ఐటీ , టెలికాం మరియు అంతరిక్ష పరిశోధన రంగాలలో ప్రపంచంలో భారత దేశాన్ని అగ్రగామిగా నిలిచేందుకు పునాదులు వేసింది రాజీవ్ గాంధీ అని అన్నారు అణగారిన బతుకుల్లో వెలుగులు నింపి ఆఖరి క్షణం వరకు దేశం కోసమే బతికిన మహానేత రాజీవ్ గాంధీ అని కొనియాడారు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆ మహనీయుడికి కోవతులతో ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో జంగం కొమురయ్య కందులసదాశివ్ , పల్లపు కొమురయ్య , మేకల సమ్మయ్య , గాజులశివశంకర్ , బొంగాని సదయగౌడ్ , బందారి చంద్రయ్య , కందుల అశోక్ పటేల్ , కుంచంమల్లయ్య , మాడిశెట్టి శంకరయ్య , దొడ్ల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక టెక్నాలజీ విప్లవం

తెచ్చిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కింది

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు వరకాంతం జంగారెడ్డి మాట్లాడుతూ ,, సాంకేతిక టెక్నాలజీ విప్లవం ద్వారా భారత దేశాన్ని ఐటీ , టెలికాం మరియు అంతరిక్ష పరిశోధన రంగాలలో ప్రపంచంలో భారత దేశాన్ని అగ్రగామిగా నిలిచేందుకు పునాదులు వేసింది మాజీ ప్రదాని రాజీవ్ గాంధీ అని అన్నారు అణగారిన బతుకుల్లో వెలుగులు నింపి ఆఖరి క్షణం వరకు దేశం కోసమే బతికిన మహానేత రాజీవ్ గాంధీ అని కొనియాడారు ఆ మహనీయుడికి ఘనంగా నివాళులు అర్పించారు.

హెూమాలతోనే సమాజం బాగుంటుంది

//ప్రజాగొంతుక న్యూస్// ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో // మే 22//

మంచిర్యాల పట్టణంలోని సీనియర్ న్యాయవాది పేరం రాజయ్య గృహం లో మంగళవారం అనఘా వ్రతం మరియు గణపతి హెూమం మైసూర్ పీఠాధిపతి శ్రీ సచ్చిదానంద స్వామీజీ ప్రియ శిష్యులు వేణుగోపాల్ శర్మ చే అనఘా వ్రతం మరియు గణపతి హెూమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వేణుగోపాల్ శర్మ మాట్లాడుతూ ఇలాంటి పవిత్రమైన హెూమం నిర్వహించడం వలన మనము, మన సమాజం, మన చుట్టూ ఉండే వాతావరణం బాగుంటుంది. ఈ పవిత్రమైన హెూమం నుండి విడుదలైన గాలిని మనం పీల్చుకోవడం వలన మన ఆరోగ్యం బాగుంటుంది మరియు మనం మానసికంగా,శారీరకంగా దృఢంగా ఉంటామని మనం ఆరోగ్యంగా బాగుంటేనే సమాజం బాగుంటుందని అన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ న్యాయవాది పేరం రాజయ్య-జోత్స్న దంపతులు, న్యాయవాద దంపతులు అలేఖ్య - నటేశ్వర్, ప్రొఫెసర్ డాక్టర్ ప్రణయ మరియు ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

పిడిఎస్ రైస్ పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు...

ప్రజా గొంతుక పెద్దపల్లి :

పెద్దపల్లి జోన్ ధర్మారం పోలీస్ స్టేషన్ పరిధి చుట్టప్రక్కల ప్రాంతాల నుండి తక్కువ ధరలకు కొనుగోలు చేసి ధర్మారం పట్టణం మార్కెట్ యార్డ్ ఏరియా లోని ఒక రేకుల ఇంట్లో పిడియస్ బియ్యన్ని నిల్వ ఉంచారనే నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్సు సిబ్బంది తనిఖీ నిర్వహించగా బ్యాగ్ లలో నింపి ఉన్న 110 క్వింటాళ్ల పిడియస్ రైస్ దుదని తుఫాన్ సింగ్, చింతల సంపత్ లకి చెందినవి గా గుర్తించి సుమారు 110 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ స్వాధీన చేసుకున్నారు తదుపరి విచారణ నిమిత్తం ధర్మారం పోలీస్ స్టేషన్ వారికీ అప్పగించడం జరిగిందని తెలిపారు.

మానేరులో ఇసుక త్రవ్వకాలు చట్ట విరుద్ధం-ఎన్జిటి సంచలన తీర్పు

- ప్రభుత్వానికి 50 కోట్ల జరిమానా విధింపు

ప్రజా గొంతుక ఉమ్మడి కరీంనగర్ :

గత ప్రభుత్వం మానేరు నదిలో అనేకచోట్ల డీసిల్టేషన్ పేరిట ఏర్పాటు చేసిన ఇసుక రీచులు పర్యావరణ చట్టాలకు విరుద్ధమని నేడు (మంగళవారం) జాతీయ హరిత న్యాయస్థానం(ఎన్జీటీ) తీర్పును ప్రకటించింది. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం మానేరు నదిలో చెక్ డ్యాములు నిర్మించకుండానే పూడికతీత పేరుతో కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లా పరిధిలో అనేకచోట్ల ఇసుక రీచులు ఏర్పాటు చేసి విధ్వంసానికి పాల్పడింది. మానేరు తీర ప్రాంత రైతాంగం జీవనోపాదులు ఈ కారణంగా తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఇసుక మాఫియా తో కుమ్మక్కైన గత ప్రభుత్వ పెద్దలు వందల కోట్ల రూపాయలు అక్రమంగా పోగేసుకున్నారని ఆరోపణలు వెల్లువెత్తాయి. స్థానిక రైతాంగ ప్రయోజనాల పరిరక్షణ కోసం కొందరు ఆలోచనా పరులు ఏర్పాటు చేసిన మానేరు పరిరక్షణ సమితి వివిధ పిటిషన్లతో న్యాయ పోరాటాన్ని ప్రారంభించారు. డీసిల్టేషన్ చట్ట విరుద్ధమని పేర్కొంటూ ఎన్జీటీలో ఐదు పిటిషన్లు దాఖలు అయ్యాయి. వాటన్నిటిని పరిష్కరిస్తూ నేడు (మంగళవారం)ఎన్జీటీ సంచలనమైన తీర్పును వెలువరించింది. పర్యావరణ అనుమతులు లేకుండా మానేరులో ఏర్పాటుచేసిన ఇసుక రీచ్ లు చట్ట విరుద్ధమని ప్రకటించింది.అంతే కాకుండా అందుకు బాధ్యత వహిస్తూ రాష్ట్ర ప్రభుత్వ మైనింగ్ మరియు టిఎస్ఎండిసి విభాగాలు చెరొక 25 కోట్ల రూపాయల జరిమానా చెల్లించాలని ఆదేశించింది. మూడు నెలల్లోగా 50 కోట్ల రూపాయలను గోదావరి రివర్ మేనేజ్మెంట్ బోర్డు కు చెల్లించాలని తీర్పులో పేర్కొంది. అట్టి మొత్తాన్ని రివర్ బోర్డు మానేరు పరిరక్షణకు వినియోగించాలని న్యాయస్థానం తన తీర్పులో పేర్కొంది. అంతేకాకుండా మానేరులో అన్ని ఇసుక రీచ్ లను రద్దు చేయించడానికి వెంటనే చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. ఇట్టి తీర్పు అమలు నివేదిక సమీక్షకై కేసును సెప్టెంబర్ 23వ తేదీకి వాయిదా వేసింది.

మానేరు పరిరక్షణ సమితి హర్షం

రెండేళ్ల తమ సుదీర్ఘ న్యాయ పోరాటానికి ముగింపుగా లభించిన విజయం పట్ల మానేరు పరిరక్షణ సమితి నాయకులు హర్షం ప్రకటించారు. ఈ పోరాటంలో భాగమై తమకు అండగా నిలిచిన పర్యావరణ వేత్తలు, మేధావులు, మీడియాకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎన్జీటీ పిటిషన్ దారుడు సంది సురేందర్ రెడ్డి మాట్లాడుతూ,,సామాన్య రైతునైన తాను అనేక కష్టనష్టాలకు ఓర్చి ప్రజా ప్రయోజన వ్యాజ్యం ద్వారా ఎన్జిటిలో న్యాయ పోరాటానికి దిగానని.. చిన్న రైతు నైన తనకు తల్లి లాంటి మానేరు మాత్రమే జీవనాధారం అని దీని విధ్వంసానికి పాల్పడిన వారిని ఎదుర్కోవడానికి ఎంతో సాహసంతో కృషి చేయాల్సి వచ్చిందని తెలిపారు. ఎన్జీటీ తీర్పుతో లభించిన విజయం మానేరు తీర ప్రాంతంలో జీవనం కొనసాగించే తనలాంటి సాధారణ రైతాంగానికి అంకితం అని తెలిపారు. గత ప్రభుత్వం మానేరులో విధ్వంసానికి పాల్పడుతూ అనేక అరాచకాలకు తెగ బడిందని, ప్రశ్నిస్తే కేసులతో తనను వేధించారని తెలిపారు. ఇసుక మాఫియా గత ప్రభుత్వంతో కుమ్మక్కై వేలకోట్ల రూపాయలను అక్రమంగా దోచుకుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి గారు ప్రజలకు ఇచ్చిన హామీలో భాగంగా, ఎన్జీటీ ఇచ్చిన తీర్పు నేపథ్యంలో అక్రమాలకు పాల్పడిన ఇసుక మాఫియా పై కఠిన చర్యలు చేపట్టాలని కోరారు. స్థానిక రైతాంగాన్ని ఆదుకోవడానికి వెంటనే మానేరు నదిలో పటిష్టమైన చెక్ డాముల నిర్మాణాలను పూర్తిచేయాలని కోరారు.

ఎన్జీటీ సహ పిటిషన్ దారుడు మానేరు పరిరక్షణ సమితి నాయకులు చిటికేసి సతీష్ కుమార్ మాట్లాడుతూ,,త్వరలో మానేరు పరిరక్షణ సమితి నాయకులు, పర్యావరణ ఉద్యమకారులు అందర్నీ సమావేశపరిచి భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తామని తెలిపారు.

పెండింగ్ భూసేకరణ పూర్తిపై ప్రత్యేక దృష్టి...

2024/05/21 11:19
5:25 pm

- అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్

ప్రజా గొంతుక పెద్దపెల్లి :

జిల్లాలో వివిధ ప్రభుత్వ ప్రాజెక్టుల క్రింద చేపట్టాల్సిన పెండింగ్ భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు

మంగళవారం అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో పెండింగ్ భూ సేకరణ పై సంబంధిత అధికారులతో సమీక్షించారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, పెద్దపల్లి, మంథని డివిజన్ కు సంబంధించి జాతీయ రహదారుల నిర్మాణం, సింగరేణికి సంబంధించి ఆర్.జీ 1, 2, 3 లలో పెండింగ్ లో ఉన్న భూ సేకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. భూ సేకరణ ప్రక్రియ పూర్తి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అదనపు కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు

ఈ సమీక్షా సమావేశంలో మంథని,పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారులు హనుమా నాయక్, బి గంగయ్య, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ జిల్లా అధికారి శ్రీనివాస్, సింగరేణి అధికారులు, తహసిల్దార్ లు, డిప్యూటీ తహసిల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎక్కువైనా గుడుంబా కర్మాగారాలు

మధ్యతరగతి కుటుంబాలు బుగ్గి పాలు

ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి) మే 21 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చుంచుపల్లి రుద్రంపూర్ ,ధన్బాద్ పంచాయతీలోని తండాల్లో జోరుగా గుడుంబా తయారీ కేంద్రాలు తయారీదారులకు కాసుల పంట తయారీ దారులు గుట్టుచప్పుడు కాకుండా తయారు చేసి రహస్యంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తూ దందా సాగిస్తున్నారు. మద్యం ధరలు విపరీతంగా పెరగడంతో పేద, మధ్య తరగతి ప్రజలు నాటుసారా వైపు మల్లుతున్నారు. ఇటీవల రుద్రంపూర్ లోని ఎస్ ఆర్ టి కాలనీవాసులు గుడుంబా తయారీదారులపై విరుచుకుపడ్డారు కానీ గుడుంబాను నిరోధించాల్సిన సంబంధిత ఎక్సైజ్ అధికారులు మూలాలపై దృష్టిపెట్టకుండా అడపాదడప దాడులు చేస్తూ అమ్మకందారులకు అడ్డుకట్ట వేయలేక పోతున్నారని విమర్శలు వస్తున్నాయి.

కొందరు గుడుంబా కాయడమే వృత్తిగా పెట్టుకుని పల్లెల్లో, తండాల్లో జోరుగా దందాను సాగిస్తున్నారు. గుడుంబా కేవలం పల్లెలు, తండాలకే పరిమితం కాకుండా ఇప్పుడు

పట్టణాలకు సైతం పాకింది.జిల్లాలో నాటుసారా తయారీ జోరందుకుంది. మద్యం ధరలు ఎక్కువగా ఉండడంతో పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన వారు తక్కువ ధరల్లో లభించే గుడుంబా వైపు మరులుతున్నారు. దీంతో పల్లెలతో పాటు పట్టణాల్లోనూ సారా అమ్మకాలు జోరుగా పారుతున్నాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో విచులవిడిగా తయారవుతోంది.

. కొందరు సారా తయారీనే వృత్తిగా మలుచుకొని పెద్దఎత్తున తయారుచేసి అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

గుడుంబా నిఘా కరువు

జిల్లాలో నిషేధిత గుడుంబాపై ఎక్సైజ్ శాఖ ప్రత్యేక నిఘా పెట్టలేకపోతుందనే విమర్శలు వస్తున్నాయి. ప్రధానంగా నాటుసారా తయారు చేసే మూలాలపై సంబంధిత

శాఖఅధికారులు దృష్టి సారించకపోవడంతో విచ్చలవిడిగా నాటుసారా తయారవుతుందనే వాదన వినిపిస్తోంది. సారా అమ్మకాలు ఆగాలంటే తయారీ మూలాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. గుట్టుగా తయారీ చేస్తూ వివిధ ప్రాంతాలకు సరఫరా

చేస్తున్నారు. కొందరు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే దురాశతో గుడుంబాను పెద్ద ఎత్తున తయారు చేస్తూ ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇకపైన అధికారులు గుడంబాపై దృష్టి సారించి గుడుంబా మూలాలను పెరికివేయాలని ప్రజలు కోరుకుంటున్నారు

ఘనంగా రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి

- మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్

ప్రజా గొంతుక ఓదెల :

ఓదెల మండలం కొలనూర్ రైల్వే గేట్ దగ్గర ఆధునిక భారత నిర్మాత, మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కోవతులతో ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు , మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,, సాంకేతిక టెక్నాలజీ విప్లవం ద్వారా భారత దేశాన్ని ఐటీ , టెలికాం మరియు అంతరిక్ష పరిశోధన రంగాలలో ప్రపంచంలో భారత దేశాన్ని అగ్రగామిగా నిలిచేందుకు పునాదులు వేసింది రాజీవ్ గాంధీ అని అన్నారు అణగారిన బతుకుల్లో వెలుగులు నింపి ఆఖరి క్షణం వరకు దేశం కోసమే బతికిన మహానేత రాజీవ్ గాంధీ అని కొనియాడారు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆ మహనీయుడికి కోవతులతో ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో జంగం కొమురయ్య కందులసదాశివ్ , పల్లపు కొమురయ్య , మేకల సమ్మయ్య , గాజులశివశంకర్ , బొంగానీ సదయగౌడ్ , బండారి చంద్రయ్య , కందుల అశోక్ పటేల్ , కుంచంమల్లయ్య , మాడిశెట్టి శంకరయ్య , దొడ్ల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నను భారీ మెజారిటీతో గెలిపించాలి

-పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి

రేవంత్ రెడ్డి గారి
నాయకత్వం వర్ధిల్లాలి

గొంతుక ప్రతినిధి/జనగామ:

కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను భారీ మెజారిటీతో గెలిపించాలని పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.వారి అధ్యక్షతన డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్,ఖమ్మం,నల్గోండ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నకు గ్రామ గ్రామన ప్రతీ ఒక్క పట్టబద్రుడు మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి అధ్వర్యంలో వార్డు అధ్యక్షులను మరియు మహిళ కాంగ్రెస్,యూత్ కాంగ్రెస్ నాయకులకులతో మాట్లాడి డోర్ టు డోర్ తిరుగుతూ విద్యావంతులకు,గ్రాడ్యుయేట్ లకు అవగాహన కల్పిస్తూ తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిరా,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి మల్లారెడ్డి మరియు పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అనిత వేణుమాధవ్,వార్డు అధ్యక్షులు జనార్ధన్,సంజీవరెడ్డి,మచ్చ ప్రవీణ్,బోరెల్లి సిద్దులు,ఎనగందుల వెంకటేష్,బృంగి భాస్కర్,మిద్దెపాక స్టాలిన్,పరశు రాములు,మైనార్టీ మహిళ నాయకురాలు మున్ని బేగం,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

నీలం మధును మర్యాదపూర్వకంగా కలిసిన గిద్దెల రమేష్

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం

సామాజికవేత్త ,కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ,నీలం మధును మర్యాదపూర్వకంగా మాజీ సర్పంచ్ గిద్దెల రమేష్, కలిశారు అనంతరం శాలువాతో సత్కరించి కొమురవెల్లి మల్లన్న ప్రసాదం వారికి అందించారు. వారికి ముందస్తుగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వేణు గౌడ్, శ్రీకాంత్ అఖిల్ మాల , సందీప్, కర్ణాకర్ నాగరాజు పాల్గొన్నారు.

ఎస్ బి ఐ ఖాతాదారుల రక్షణ, ప్రయోజనాలే ముఖ్యం

ప్రజా గొంతుక న్యూస్(ప్రతినిధి)మే 21/



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్ బి ఐ అనేది ప్రభుత్వ రంగ బ్యాంకు ఎప్పుడు కూడా ఖాతాదారుడి ప్రయోజనం రక్షణను ఆలోచిస్తుందని ఖాతాదారులకు ఉపయోగపడే విధంగా అనేక రకాలుగా ప్రయోజనాలను అందజేస్తుందని కొత్తగూడెం రీజినల్ మేనేజర్ మిద్దెల సత్యనారాయణ అన్నారు. 2024 మే 21 మంగళవారం రుద్రంపూర్ ఎస్బిఐ బ్రాంచ్ లో 20 లక్షల చెక్కును ప్రమాదంలో మరణించిన ఖాతాదారుడి వారసులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...రుద్రంపూర్ ఎస్ బి ఐ బ్యాంకులో పాల్వంచకు చెందిన కేటీపీఎస్ ఉద్యోగి దూదిమెట్ల లింగయ్య ఖాతా కలిగి .2023 సంవత్సరం డిసెంబర్ 25న ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో లింగయ్య మరణించాడు. రుద్రంపూర్ ఎస్ బి ఐ బ్యాంకు లో ఎస్ బి ఐ జనరల్ ఇన్సూరెన్స్ పాలసీని లింగయ్య కలిగి ఉన్నాడు. ప్రమాదవశాత్తు ప్రమాదంలో లింగయ్య మరణించడంతో వారి కుటుంబ సభ్యులకు ఆర్ ఎం మిద్దెల సత్యనారాయణ చేతుల మీదుగా లింగయ్య భార్య జయలక్ష్మి కి 20 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ ఎం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భీమా కలిగి ఉండాలని ఆయన ఎస్ బి ఐ ఖాతాదారులను కోరారు. కుటుంబ సభ్యులు ఇంటి యజమానిని నమ్ముకొని వారి కుటుంబ సభ్యులు ఉంటారని బీమా చేయడం వలన కుటుంబ పెద్ద అనుకొని సందర్భాల్లో మరణించినట్లయితే ఆయన కుటుంబ సభ్యులకి బీమా సొమ్ము ఆర్థికంగా ఎంతో కొంత తోడ్పాటును ఉంటుందన్నారు రుద్రంపూర్ బ్యాంక్ మేనేజర్ చుందూరు వెంకటేష్ మాట్లాడుతూ ఎస్ బి ఐ బ్యాంక్ ఖాతాలో జనరల్ ఇన్సూరెన్స్ , పాయ ఫండ్స్, ఎస్బిఐ వై, పి ఎం ఎస్ బి వై ,పీఎం జె జె బి వై, ఇతర పాలసీలు కలిగి ఉన్నాయని వీటిపై అవగాహన కోసం మా బ్యాంకు సిబ్బందిని గాని మేనేజర్ ని గాని అడిగితే తెలుసుకొని ఏదైతే మీకు వర్తిస్తుందో ఏదైతే మీకు బాగుంటుంది దానిని మీకు మా సిబ్బంది ద్వారా తెలుసుకొని చేయించుకోవచ్చు అన్నారు ఖాతాదారులకు సేవలు అందించడంలో ఎల్లప్పుడూ సిబ్బంది ముందు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది లోన్ మేనేజర్ గుగులోత్ వెంకన్న, శశి ప్రీతం, హనుమంతు సిఎస్పి నిర్వాహకులు సింగం అరుణ్ కుమార్ రాజేష్, బ్యాంకు సిబ్బంది ఖాతాదారులు పాల్గొన్నారు

జగిత్యాల నుండి మహారాష్ట్రకి అక్రమంగా పిడిఎస్.బియ్యం. పట్టివేత

-ఐచర్ డ్రైవర్ ని అదుపులోకి తీసుకున్న
-రామగుండం టాస్క్ ఫోర్స్ పోలీసులు.

ప్రజా గొంతుక న్యూస్.

మంచిర్యాల జిల్లా. మంగళవారం జగిత్యాల నుండి మహారాష్ట్రకి ఐచర్ వ్యాన్ లో తరలిస్తున్న.సుమారు 4,50,000/- రూపాయల విలువ గల 150 క్వింటాళ్ళ ప్రభుత్వ బియ్యంను పట్టుకున్నారు

వివరాల్లోకి వెళితే..

రామగుండం కమీషనరేట్ మంచిర్యాల జిల్లా మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని టోల్ గేట్ సమీపంలో, మంగళ వారం ఉదయం ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని మహారాష్ట్ర కి అక్రమంగా తరలిస్తున్నారనే పక్కా సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ సంజయ్, ఎస్ఐ ఉపేందర్ సిబ్బంది తో కలిసి అనుమానిత ఐచర్ వాహనన్ని అపి తనిఖీ చేయగా అందులో సుమారు 150 క్వింటాళ్ళ రేషన్ బియ్యం పట్టుబడ్డాయి. ఐచర్ వాహనం డ్రైవర్ మహుముద్ అలీ నీ అదుపులోకి తీసుకొని విచారించగా, ఆసిఫాబాద్ జిల్లా వాంకిడికి చెందిన ష%శీ%శిర్.అనే వ్యక్తి జగిత్యాల జిల్లా లో తక్కువ ధరకు బియ్యాన్ని కొనుగోలు చేసి, మహారాష్ట్ర కి తరలిస్తున్నామని వివరించారు

150 క్వింటాళ్ళ రేషన్ బియ్యం ఐచర్ టీఎస్ 19.టి ఏ5987 నెంబర్ వాహనాన్ని మందమరి పోలీస్ స్టేషన్ కి తరలించారు

రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్.ఐపీఎస్ టాస్క్ ఫోర్స్ సిఐ సంజయ్ ని, ఎస్సై ఉపేందర్ ను సిబ్బందిని అభినందించారు

అనంతరం మాట్లాడుతూ ప్రతి ఇల్లీగల్ యాక్టివిటీ మీద, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారి పైన, అసాంఘిక కార్యకలాపాలు చేపట్టే వారి పైన టాస్క్ ఫోర్స్ పోలీసులు పూర్తి సమాచారం సేకరించి అణిచివేయడం జరుగుతుందనీ, అక్రమార్కుల మీద నిరంతరం నిఘా ఉంటుందని , వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ, గంజాయి రవాణా, నకిలీ పత్తి విత్తనాలు, జీరో వ్యాపారాలు, అక్రమ భూదందాలు భూకబ్జాలు, నకిలీ వ్యాపారాలు, జాబ్ ఫ్రాడింగ్ , ఇసుక, బొగ్గు, పిడియస్ రైస్ అక్రమ రవాణా, క్రికెట్ బెట్టింగ్ ,గేమింగ్ ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామనీ, ఇలాంటి వాటిపై సీపీ టాస్క్ ఫోర్స్ తో వరుస దాడులు నిర్వహించి అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ, సీపీ టాస్క్ ఫోర్స్ , ప్రజల సహకారంతో అధునాతన సాంకేతిక పద్ధతుల ద్వారా అక్రమార్కుల కదలికలను గుర్తించి అక్రమ వ్యాపారాలపై, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై వరుస దాడులు నిర్వహిస్తుందనీ సీపీ ఎం శ్రీనివాసులు హెచ్చరించారు.

ఓ మనిషీ నీవెక్కడ..?

ఓ మనిషీ నీవెక్కడ..?'మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు. మచ్చుకైనా లేడు చూడు మానవత్వం ఉన్నవాడు%ొ%' పతనం అంచున ఊగిసలాడుతున్న మానవ సంబంధాల గూర్చి ఓ కవి ఆవేదనకు అక్షర రూపం ఈ వాక్యాలు. సమాజంలో నానాటికి పెరిగిపోతున్న నేరాల తీవ్రతను చూస్తే, వాటి వెనుక ఉన్న నేపథ్యాలు పరిశీలిస్తే మారుతున్న మనిషి ప్రవర్తనపట్ల ఒకింత ఆందోళన కలగక మానదు. మనిషి ప్రయాణం ఎటు నుండి మొదలై ఎటుగా వెళ్తుందనేది నేటి ప్రశ్న.

మానసిక స్థితి సరిగా లేని కూతురు భారంగా మారింది ఆ తల్లిదండ్రులకు. పదమూడు నెలల బిడ్డకు ఆమె తల్లి అనే విషయం కూడా మర్చిపోయారు. నూలు పోగులు గొంతుకు బిగించి చంపేశారు. ఓ పసిబిడ్డను తల్లిలేని అనాథను చేశారు. ఆస్తికోసం కన్నతల్లిని చంపేశాడు ఓ కొడుకు. పంపకాల్లో వచ్చిన విభేదాలతో తాతనే చంపేశారు ఇద్దరు మనవళ్ళు. నీటి కోసం జరిగిన గొడవతో భార్యతో కలిసి తండ్రిని చంపాడు మరో కొడుకు. ప్రేమించిన వ్యక్తితో మాట్లాడుతున్న కూతురిని చూసి తల్లి భరించలేక పోయింది. పట్టరాని కోపంతో విపరీతంగా కొట్టి చీరతో ఊరేసి చంపేసింది. భార్యపై అనుమానంతో కత్తితో పొడిచి చంపాడు ఓ భర్త. పుట్టిన రోజు నాడు తనను దుబారు తీసుకెళ్ళలేదని భర్తను కొట్టి చంపింది ఓ భార్య. ఈ వారం రోజుల్లో జరిగిన వరుస సంఘటనలు ఇవి. నిత్యం ఎక్కడో ఓ చోట, ఏదో ఒక సందర్భంలో ఇలాంటివి జరగడం మనం చూస్తూనే ఉన్నాం. ఆస్తుల కోసం, అవసరాల కోసం అయినవారినే పొట్టన పెట్టుకుంటున్న ఈ ఘటనలు కన్నా, విన్నా మనసున్న మనిషి హృదయం ద్రవించకమానదు. ఇలాంటి హృదయవిదారక ఘటనలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. మానవ సంబంధాలు మంటకలుస్తు న్నాయి. ఆస్తుల కోసం తోడబుట్టిన వారే ఒకరినొకరు హతమార్చుకుంటున్నారు. కడ దాకా తోడుంటానని ప్రమాణం చేసిన భార్యా, భర్తలు ఒకరిపై ఒకరు దాడులు చేసుకుంటూ చంపుకుంటున్నారు. రక్తం పంచుకు పుట్టిన వారు ఆప్యాయతలు పంచుకోవాల్సింది పోయి కత్తులు దూసుకుంటున్నారు. అన్నను తమ్ముడు, తమ్ముడిని అన్న, తండ్రిని తనయుడు, కొడుకును తండ్రి, అత్తను కోడలు, కోడలిని అత్త ఇలా ఎవరైతేనేమి%ొ% ఈ ఘటనల్లో హత్య చేయబడుతున్నది మానవ సంబంధాలు. ఆస్తి తగాదాలు, ఆర్థిక భారాలు, వివాహేతర సంబంధాలే ఇలాంటి హత్యలకు కారణమవుతున్నాయి. ఇలాంటి ఘటనల్లో అందుకు కారణమైన తల్లిదండ్రులనో, భార్యాభర్తలనో, కొడుకులనో, కూతుళ్లనో, మనవళ్లనో నిందిస్తే సమస్యలకు పరిష్కారం దొరకదు. వ్యవస్థలోని రుగ్మతలను రూపుమాపకుండా మనిషిలో మానవత్వం కొరవడిందని నిందించుకుంటే దాని వల్ల ఎలాంటి ఫలితం ఉండదు. 'మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలే' అని చెప్పిన పెద్దమనిషి ఎంత కరెక్టో కదా! ఇది ఇప్పుడు ఆచరణలో రుజువవుతోంది. మానస సంబంధాలన్నీ డబ్బు చుట్టూనే తిరుగుతున్నాయి. నేటి ప్రపంచీకరణ యుగంలో ఈ ధోరణి మరింత పెచ్చరిల్లిపోతోంది. మనది, మనం, మేము అనే స్థానంలో నా, నేనూ, నాది వచ్చి చేరాయి. ప్రేమ, అప్యాయత, అనురాగం, అనుబంధం ఉండాల్సిన చోట స్వార్ధం, ఈర్ష్య, ద్వేషం, కుళ్లు నిండిపోయాయి. ఇలాంటి రుగ్మతలు చుట్టుముట్టిన సమాజంలో మానవత్వం కోరడమంటే ఎడారిలో నీటి చెలిమకై వెదకడమే. అన్నీ పరిశీలించి చూస్తే మనుషులు తమలో సహజంగా ఉండాల్సిన ప్రేమ, సున్నితత్వం మెల్లమెల్లగా కోల్పోతున్నారు. దాని స్థానంలో క్రూరమైన ప్రవర్తన బయటకు రావడం, ఏదో ఒక అంశం (ఆస్తి, ప్రేమ, సంబంధాలు) అడ్డుగా రావడం, వెరసి మానసిక భావోద్వేగాలను అదుపులో పెట్టుకోలేక పోతున్నారు. దాని ఫలితంగా క్షణికమైన నిర్ణయాలు తీసుకొని హింసకు పాల్పడుతున్నారు. ఇది మనందరం తీవ్రంగా పరిగణించాల్సిన విషయం. నేరానికి పాల్పడే ముందు దాని తర్వాత జరగబోయే పరిణామాలు ఆలోచించలేకపోవటం మూలంగా జరుగుతున్న ఘోరాలివి.

ఏది ఏమైనా ఒక మనిషి ఇంకో మనిషిపై హింసకు పూనుకోవడం అనేది అనైతిక చర్యగానే భావించాలి. ప్రపంచీకరణ మాయలో పడి మనిషి మానవత్వం మర్చిపోతున్నాడు. డబ్బు, ఆర్థికమే ప్రధానంగా మారి విలువలు మాయమైపోతున్నాయి. వీటిల్లో మార్పు తెచ్చేందుకు ప్రధాన భూమిక పోషించాల్సింది ప్రభుత్వాలు. ప్రజల భారాలను తగ్గించి, మానసిక ఒత్తిడి నుండి కాపాడాల్సిందీ ప్రభుత్వాలే. కానీ వారి బాధ్యతను మరిచి కార్పొరేట్లకు దాసోహమయ్యారు. మార్కెట్ కోసం మనుషులను సృష్టించుకుంటున్నారు. మానవ విలువలు మృగ్యమైపోతున్నా వారు మాత్రం లాభాలే పరమావధిగా బతుకు తున్నారు. ఇలాంటి తరుణంలో సమాజంలోని రుగ్మతలను రూపుమాపేందుకు అందరూ నడుం బిగించాలి. మాయమైపోతున్న మానవ విలువల గురించి విస్తృత అవగాహన కల్పించాలి. అందరి అవసరాలు తీర్చే అసమానతలు లేని సమాజం దీనికి పరిష్కారం. అందుకు ప్రభుత్వాలతో పాటు పౌరసమాజమూ పూనుకోవాలి.

రైసీ అంతిమయాత్ర ప్రారంభం

-రైసీ అంతిమయాత్ర ప్రారంభం: తబ్రీజ్‌లో లక్షలాది మంది కన్నీటి వీడ్కోలు
- నేడు టెహ్రాన్‌కు భౌతికకాయం
- రేపు మషాద్‌లో ఖననం

తబ్రీజ్ : ప్రియతమ నేతను కడసారి వీక్షించేందుకు లక్షలాది మంది ఇరానీయన్లు తబ్రీజ్‌కు పోటెత్తారు. ఆదివారం హెలికాప్టర్ ప్రమాదంలో మరణించిన ఇరాన్ అధ్యక్షులు ఇబ్రహీం రైసీ అంతిమ యాత్ర మంగళవారం ప్రారంభమయింది. తూర్పు అజర్‌బైజాన్ ప్రావిన్స్ రాజధాని తబ్రీజ్‌లో ప్రారంభమైన ఈ యాత్రలో లక్షలాది మంది భాగమయ్యారు. మృతి చెందిన అధ్యక్షుడి చిత్రాలు, ఇరాన్ జాతీయ జెండాలు ప్రదర్శిస్తూ తబ్రీజ్ సెంట్రల్ స్క్వేర్ నుంచి అంతిమ యాత్రతో పాటు బయలుదేరారు. ఇరాన్‌లో ఇతర నగరాల్లో కూడా రైసీ అంతిమ యాత్ర జరగనుంది. మంగళవారం తబ్రీజ్ తరువాత ఇరాన్‌లో మతపరంగా ముఖ్య పట్టణమైన కోమ్‌లో రైసీ అంతిమ యాత్ర నిర్వహించారు. బుధవారం దేశ రాజధాని టెహ్రాన్‌లో భారీ ఎత్తున అంతిమ యాత్ర నిర్వహించనున్నారు. ఇక్కడ జరిగే ప్రార్థనలకు సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ నేతృత్వం వహించనున్నారు. అలాగే బుధవారం అంతిమయాత్రలో దేశ, విదేశాలకు చెందిన ప్రముఖులు పాల్గొననున్నారు. రైసీ అంత్యక్రియలను అతను పుట్టి పెరిగిన, ఇరాక్‌లో రెండో అతి పెద్ద పట్టణం మసాద్‌లో గురువారం నిర్వహించనున్నారు.

కొనసాగుతున్న విచారణ

ఆదివారం జరిగిన హెలికాప్టర్ ప్రమాదంపై విచారణ కొనసాగుతున్నట్లు ఇరాన్ అధికారులు తెలిపారు. ప్రమాదానికి విద్రోహ చర్య కారణం అనడానికి ఎలాంటి ఆధారాలు లేవని తెలిపారు. వాతావరణ పరిస్థితులు, కఠినంగా ఉన్న భూభాగం, సాంకేతిక సమస్యలు వంటి అంశాలు కారణంగా భావిస్తున్నట్లు చెప్పారు. అలాగే దట్టమైన పొగమంచుతో కూడి ఉన్న ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో హెలికాప్టర్‌ను టేకాఫ్ చేయడానికి ఎలా అనుమతించారనే అంశంపైనా విచారణ చేస్తున్నట్లు చెప్పారు.

సీబీసీ చెక్కభజన..

- జనం సొమ్ముతో బీజేపీ ప్రచారం
- 113 రోజుల్లో సుమారు రూ.39 కోట్ల వ్యయం
- 'మోడీ గ్యారంటీ' కోసం కోట్లు ఖర్చు

ముంబయి : అది ప్రభుత్వ పథకాలు, ప్రణాళికలను గురించి ప్రచారం చేసేందుకు ఉద్దేశించిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ). కానీ అది తన విధులను గాలికి వదిలేసి పాలక బీజేపీ సేవలో తరిస్తోంది. ఎన్నికలకు ముందు ఆ పార్టీ కోసం గూగుల్ యాడ్స్‌లో పెద్దఎత్తున నిధులు వెచ్చించింది. గత నవంబరులోనే దేశంలో సార్వత్రిక ఎన్నికల వేడి రాజుకుంది. అదే అదనుగా భావించిన బీజేపీ భారీ స్థాయిలో రాజకీయ ప్రకటనలు గుప్పించడం ప్రారంభించింది. అది కూడా ప్రభుత్వ సొమ్ముతో. అంటే 'సొమ్మొకడిది%ౌ%సోకొకడిది' అన్న మాట. ఇందుకోసం సీబీసీ సేవలను ఉపయోగించుకుంది.

'మోడీ కీ గ్యారంటీ' అనేది మోడీ వ్యక్తిగత హామీ. కానీ దానికి సీబీసీ ప్రచారం కల్పించింది. మోడీ కీ గ్యారంటీ అనే ట్యాగ్‌లైన్‌తో నవంబర్ మూడో వారం నుంచే గూగుల్‌లో బీజేపీ ప్రచారం ప్రారంభించింది. అదే సమయంలో మరో సంస్థ దాదాపు అదే తరహా ప్రచారం కోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేయడం మొదలు పెట్టింది. దానికి 'మోడీ సర్కార్ కీ గ్యారంటీ' అని పేరు పెట్టింది. అయితే కొన్ని నెలల పాటు కొనసాగిన ఆ వీడియో ప్రకటనలో మోడీ గ్యారంటీ అనే చెప్పుకున్నారు.

కాంగ్రెస్ ఫిర్యాదు

ఈ ప్రకటనలు బీజేపీ నుంచి రాలేదు. అలా వచ్చి ఉంటే అభ్యంతరం ఏముంటుంది? ప్రభుత్వ ప్రచార సంస్థ సీబీసీ.. ఈ ప్రకటనల బాధ్యతను భుజాన వేసుకుంది. ఆ ప్రచారానికి వెచ్చించిన సొమ్మంతా పన్ను చెల్లింపుదారులదే. సీబీఐ ప్రకటనలు ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తున్నా యని, ఆ సంస్థ పాలక పక్షం ప్రచారం కోసం ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేస్తోందని ఆరోపిస్తూ మార్చి 22న ఎన్నికల కమిషన్‌కు కాంగ్రెస్ ఫిర్యాదు చేసింది. బీజేపీ ప్రచారం కోసం ప్రజాధనాన్ని ఉపయోగించడంపై అల్ జజీరా ఛానల్ విచారణ చేపట్టింది.

రికార్డు స్థాయిలో సీబీసీ ఖర్చు

సుమారు నాలుగు నెలల వ్యవధిలోనే గూగుల్ ప్రకటనల కోసం సీబీసీ రూ.38.7 కోట్లు ఖర్చు చేసిందని అల్ జజీరా తేల్చింది. నవంబరులో ఆన్‌లైన్ వేదికపై ప్రకటనలు ఇవ్వడం మొదలుపెట్టిన ఆ సంస్థ మార్చి 15 వరకూ దానిని కొనసాగించింది. అదే రోజు ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవడంతో ఈ ప్రచారానికి బ్రేక్ పడింది. ఆ కాలంలో గూగుల్‌లో ప్రకటనల కోసం అధిక మొత్తం వెచ్చించిన సంస్థగా సీబీసీ రికార్డు సృష్టించింది. రెండో స్థానంలోబీజేపీ రూ.31.4 కోట్లు ఖర్చు చేసింది. మొత్తంగా 113 రోజుల పాటు సీబీసీ ప్రచారం కొనసాగింది. 2018 జూన్ నుంచి ఈ ఏడాది మార్చి 15 వరకూ%ౌ% అంటే సుమారు ఆరేండ్లలో ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ పెట్టిన ప్రకటనల ఖర్చు రూ.27.5 కోట్లతో పోలిస్తే కేవలం 113 రోజుల్లో సీబీసీ పెట్టిన వ్యయం 41 శాతం అదనం.

మోడీ కీ పరివార్ వెనుక%ౌ

%సీబీసీ ఇచ్చిన అనేక ప్రకటనలు నినాదాలతో నిండిపోయాయి. అవన్నీ బీజేపీకి ఉపకరించే సందేశాలే. తటస్థంగా ఉండాల్సిన ప్రభుత్వ సంస్థలను బీజేపీ తన ప్రయోజనాల కోసం వాడుకుంటోందని ప్రతిపక్షాలు

MODI 2024 ONCE MORE
मैं हूं मोदी का परिवार

ఎంతగా ఆరోపించినప్పటికీ కమలదళం పట్టించుకోలేదు. ప్రధానికి ఓ కుటుంబం అంటూ ఏదీ లేదని, ఆయన తన భార్యను వదిలేశారని, పిల్లలు లేరని మార్చిలో ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ విమర్శించారు. దీనిపై ఆఘమేఘాలపై స్పందించిన బీజేపీ నేతలు తమ సామాజిక మీడియా ప్రొఫైల్స్‌ను మార్చేశారు. తమ పేర్ల పక్కన 'మోడీ కీ పరివార్' (మోడీ కుటుంబం) అని చేర్చారు.

వ్యక్తిగత ప్రకటనల కోసం%ౌ

%'మోడీ కీ గ్యారంటీ' పేరుతో సీబీసీ ప్రకటనలు విడుదల చేసింది. యూట్యూబ్, గూగుల్ యాడ్స్‌లో కూడా 'మోడీ కీ పరివార్' పేరిట ప్రకటనలు ఇచ్చింది. ఈ వ్యక్తిగత ప్రకటనల కోసం సీబీసీ పెద్ద మొత్తంలో ఖర్చు చేసింది. సాయుధ దళాలతో కలిసి మోడీ దీపావళిని జరుపుకున్నట్లు మార్చి 9న ఓ ప్రకటన వచ్చింది. ఐదు రోజుల పాటు కొనసాగిన ఈ ప్రకటన కోసం సీబీసీ రూ.5.50 లక్షలు ఖర్చు చేసింది. తొలి దశ పోలింగ్‌కు వారం రోజుల ముందు బీజేపీ తన ఎన్నికల మ్యానిఫెస్టో విడుదల చేసింది. అందులో మోడీ ఫొటో, కాషాయ రంగులు, మోడీ కీ గ్యారంటీ నినాదం ఉన్నాయి. ప్రజాధనంతో సీబీసీ ఇచ్చిన ప్రకటనల్లోనూ ఇవన్నీ ఉన్నాయి.

బీజేపీ ముందుచూపు

ప్రభుత్వ ప్రకటనల్లో రాజకీయ ప్రయోజనాలను ప్రచారం చేయకూడదని, అవి విధిగా ప్రభుత్వ కర్తవ్యాలకు సంబంధించినవై ఉండాలని 2015లో సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అయినప్పటికీ బీజేపీ ప్రభుత్వం దీనిని ఖాతరు చేయడం లేదు. 2023 మేలో%ౌ% అంటే సార్వత్రిక సమరానికి సంవత్సరం ముందు మోడీ ప్రభుత్వం సీబీసీ బడ్జెట్‌ను ఏకంగా 275 శాతానికి పెంచేసింది. వివిధ మంత్రిత్వ శాఖలు, ప్రభుత్వ విభాగాలు తమ ప్రకటనలు, ప్రచార బడ్జెట్‌లో 40 శాతం విధిగా సీబీసీకి ఇవ్వాలని నిర్దేశించింది. తద్వారా ఎన్నికల సంవత్సరంలో ఆ సంస్థ ఆర్థిక వనరులను బాగా పెంచింది. వార్తా పత్రికలు, టీవీ, రేడియో, ఔట్‌డోర్ ప్రకటనలకే పరిమితమైన సీబీసీ, గూగుల్ వంటి డిజిటల్ వేదికలను కూడా ఉపయోగించుకునేందుకు అవకాశం కల్పిస్తూ గత సంవత్సరం నవంబరులో ప్రభుత్వం నూతన డిజిటల్ ప్రచార విధానాన్ని తీసుకొచ్చింది. దీంతో డిజిటల్ వేదికల్లో ప్రచార ఖర్చు ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోయింది. ఇవన్నీ బీజేపీ ముందుచూపుతో చేసిన పనులే.